## విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా
స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల
వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189



RNI:TGTEL/25/A1882

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA

Karimnagar,Telangana | సంపుటి:1, సంచిక:18 | volume: 1 , Issue:18 | శుక్రవారం 15 అగస్టు 2025 పేజీలు : 8 వెల : 3.00







## మాస్కోలో జైశంకర్
## లావ్రోవ్ భేటీకి రంగం సిద్ధం



భారత్, రష్యా మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యం మరింత బలపడుతోంది. ఇరు దేశాల మధ్య ఉన్నత స్థాయి సమావేశాలు, పర్యటనలు ముమ్మరంగా సాగుతున్నాయి. ఈ క్రమంలోనే భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్, రష్యా విదేశాంగ మంత్రి సెర్గీ లావ్రోవ్ మధ్య మరో కీలక భేటీ జరగనుంది. ఈ నెల ఆగస్టు 21న మాస్కోలో వీరిద్దరూ సమావేశం కానున్నారు. ఈ విషయాన్ని రష్యా విదేశాంగ మంత్రిత్వ శాఖ బుధవారం అధికారికంగా ధృవీకరించింది. ద్వైపాక్షిక ఎజెండాలోని ముఖ్యమైన అంశాలతో పాటు, అంతర్జాతీయ వేదికలపై సహకారం గురించి ఇరువురు నేతలు చర్చిస్తారని ఒక ప్రకటనలో తెలిపింది. ఇటీవల భారత జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ మాస్కోలో పర్యటించిన కొద్ది రోజులకే ఈ సమావేశం జరగనుండటం ప్రాధాన్యత సంతరించుకుంది. తన పర్యటనలో దోవల్ర ష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, రష్యా భద్రతా మండలి కార్యదర్శి సెర్గీ షోయిగు, ఇతర ఉన్నతాధికారులతో భేటీ అయ్యారుగత కొంతకాలంగా జైశంకర్, లావ్రోవ్ పలు వేదికలపై సమావేశమవుతూనే ఉన్నారు. గత నెలలో జరిగిన బ్రిక్స్ సదస్సు సందర్భంగా, జూలై 15న జరిగిన షాంఘై సహకార సంస్థ విదేశాంగ మంత్రుల సమావేశం సందర్భంగా కూడా వీరిద్దరూ చర్చలు జరిపారు. పశ్చిమాసియా, బ్రిక్స్, ఎస్‌సీఓ వంటి అంశాలతో పాటు ద్వైపాక్షిక సహకారంపై మంతనాలు జరిపారు. ఈ ఏడాది మార్చి 7న భారత విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ సైతం మాస్కోలో పర్యటించి రష్యా డిప్యూటీ విదేశాంగ మంత్రితో సంప్రదింపులు జరిపారు. ఇరు దేశాల మధ్య ఉన్నత స్థాయిలో తీసుకున్న నిర్ణయాల అమలు పురోగతిని సమీక్షించారు. ఇదిలా ఉండగా, ప్రధాని నరేంద్ర మోదీ ఆహ్వానం మేరకు రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ త్వరలో భారత్‌లో పర్యటించే అవకాశం ఉంది. ఇరు దేశాల నేతల మధ్య వార్షిక సమావేశాల సంప్రదాయాన్ని కొనసాగించేందుకు ఈ పర్యటనకు సన్నాహాలు జరుగుతున్నాయి.

## నవోదయలో ఆరో తరగతి ప్రవేశాలకు
## దరఖాస్తు గడువు మళ్లీ పెంపు



హైదరాబాద్ : జవహర్ నవోదయ విద్యాలయాల్లో 2026-27 విద్యా సంవత్సరానికి ఆరో తరగతిలో ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకరణ గడువును మరోమారు పొడిగిస్తూ ప్రకటన వెలువరించింది. గతంలో ఇచ్చిన ప్రకటన మేరకు జులై 29 వరకు దరఖాస్తు గడువు ఇచ్చారు. దీనిని ఆగస్టు 13వ తేదీ వరకు పొడిగించారు. నిన్నటితో ఆ గడువు ముగియడంతో మరోమారు జవహర్ నవోదయ విద్యాలయాల సంస్థ దరఖాస్తు గడువును రెండోసారి పొడిగించింది. తాజా ప్రకటన మేరకు ఆగస్టు 27వ తేదీ వరకు ఆన్‌లైన్ దరఖాస్తులకు అవకాశం కల్పించారు. అర్హులైన, ఆసక్తి కలిగిన విద్యార్థులు ఆగస్టు 27వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. కాగా దేశ వ్యాప్తంగా మొత్తం 654 జవహర్ నవోదయ విద్యాలయాల్లో 6వ తరగతిలో సీట్ల భర్తీక రెండు విడతల్లో రాత పరీక్ష 2026 నిర్వహించనున్న సంగతి తెలిసిందే. ఏపీ, తెలంగాణతోపాటు పలు రాష్ట్రాల్లో డిసెంబర్ 13, 2025 (శనివారం)న తొలి దశ రాత పరీక్ష నిర్వహించారు. జమ్మూ కశ్మీర్ సహా పలు పర్వత ప్రాంత రాష్ట్రాల్లో వచ్చే ఏడాది (2026) ఏప్రిల్ 11న తుది దశ ప్రవేశ పరీక్ష నిర్వహిస్తారు. ప్రవేశ పరీక్షలో వచ్చిన ర్యాంకు ఆధారంగా ఆరో తరగతిలో ప్రవేశాలు కల్పిస్తారు. ఇందులో ఒక్కసారి సీటు వస్తే ఆరో తరగతి నుంచి ఇంటర్ వరకు సీబీఎస్సీ సిలబస్‌తో ఉచితంగా విద్యాతోపాటు ఆవాస, వసతి సౌకర్యాలు కల్పిస్తారు. బాలికలకు, బాలురకు వేర్వేరు వసతి సౌకర్యం ఉంటుంది. మొత్తం నవోదయ విద్యాలయాల్లో ఏపీలో 15, తెలంగాణలో 9 చొప్పున ఉన్నాయి. ఒక్కో నవోదయలో గరిష్ఠంగా 80 మంది విద్యార్థులకు ఆరో తరగతిలో ప్రవేశం కల్పిస్తారు. మొత్తం సీట్లలో 75 శాతం గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు.. మిగతా 25 శాతం సీట్లను ఇతరులకు కేటాయిస్తారు. అలాగే మొత్తం సీట్లలో మూడో వంతు బాలికలకు కేటాయిస్తారు.

## ఇందిరమ్మ ఇళ్లపై మరో గుడ్ న్యూస్

- రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో పెద్ద సంఖ్యలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పూర్తయింది...
- ఈ నెలాఖరులోగా ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు చేయాలి...
- సీఎం రేవంత్ రెడ్డి...



కాంగ్రెస్ అధికారంలో వస్తే పేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చింది. ఈ హామీమేరకు తొలుత ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రారంభించింది. లబ్దిదారులకు దారులకు విడుదల వారీగా రూ. 5లక్షలు అందజేస్తోంది. అయితే నియోజకవర్గానికి 3500 ఇళ్లు మాత్రమే కేటాయించారు. దీంతో మిగిలినవారు ఇందిరమ్మ ఇండ్ల కోసం ఎదురుచూస్తున్నారు. ప్రభుత్వం తమకు ఎప్పుడు కేటాయిస్తుందా అని పలు చోట్ల పేదలు ఆశతో ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలో రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో పెద్ద సంఖ్యలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పూర్తయిందని అధికారులు సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తెచ్చారు. ఈ నేపథ్యంలో ఈ నెలాఖరులోగా ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు చేయాలని సీఎం సూచించారు. హైదరాబాద్‌లోని హౌసింగ్ బోర్డుతో జాయింట్ వెంచర్‌గా ఉన్న ప్రాజెక్టుల్లోని సమస్యలను కూడా త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు.

## భయంతో వణుకుతున్న భాగ్యనగరం



- **మూసీ పరివాహక ప్రాంతాల్లో ప్రమాద హెచ్చరిక జారీ...**
- **హిమాయత్ సాగర్ గేట్లు ఎత్తడంతో ఉగ్రరూపం దాల్చిన మూసి...**

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వర్షాల కురుస్తున్న నేపథ్యంలో భాగ్యనగరం భయంతో వణుకుతుంది. హైదరాబాద్‌లోని పలు ప్రాంతాలు జలమయం అయ్యాయి. లోతట్టు ప్రాంతాలు చెరువులను తలపిస్తున్నాయి. జనజీవనం స్తంభించిపోయింది. అధికారులు సహాయక చర్యలు చేపడుతున్నారు. నగరంలోని పలు ప్రాంతాల్లో పర్యటిస్తూ.. సమస్యలకు పరిష్కారం చూపుతున్నారు. ఈ మేరకు అధికారులు మూసీ పరివాహక ప్రాంతాల్లో ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. ఈ నేపథ్యంలో హిమాయత్ సాగర్ 10 గేట్లను అధికారులు తెరిచారు. దీంతో కుల్సుంపురా ప్రాంతంలోని మూసీ నది రోడ్డు వరదలకు గురైంది. వెంటనే అధికారులు రోడ్డును మూసివేసి వాహనాలను దారి మళ్లించారు. అయితే గేట్లు ఓపెన్ చేయడంతో నీటితో పాటు పురగులు, పాములు రోడ్లపైకి కొట్టుకువస్తున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. హిమాయత్ సాగర్ నుండి మూసి నదిలోకి వరద నీరు వదలడంతో పురాణ పుల్ స్మశాన వాటికలోకి నీరు వచ్చి చేరింది. దీంతో అంత్యక్రియలకు విఘాతం చోటుచేసుకుంది. అయితే తాజాగా.. మూసి పరివాహక ప్రాంతాల్లో రెండో ప్రమాద హెచ్చరిక జారీ చేశారు అధికారులు. హిమాయత్ సాగర్ గేట్లు ఎత్తడంతో ఉగ్రరూపం దాల్చింది మూసి. దీంతో జియాగూడ, పురానా పూల్ రోడ్డు మార్గం పూర్తిగా నీట మునిగింది. చాదర్ ఘాట్, శంకర్ నగర్ బస్తీలలో మూసీ వరదనీరు ఇళ్లలోకి చేరింది. దీంతో అధికారులు అక్కడి ప్రజలను ఇళ్లను ఖాళీ చేయిస్తున్నారు. వారందరిని పునరావాస కేంద్రాలకు తరలించే ప్రయత్నం చేస్తున్నారు. కాగా, బేగంబజార్ మార్కెట్‌లోని సంతోషిమాత దేవాలయం సమీపంలో ఉన్న 100 సంవత్సరాల పురాతన భవనం గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు ఇవాళ ఒక్కసారిగా కూలిపోయింది. ఈ పురాతన భవనంలో గత 20 సంవత్సరాలుగా ఎవరో నివాసం ఉండడం లేదు. ప్రస్తుతం ఖాళీగానే ఉంది. అయితే ప్రమాదం జరిగినప్పుడు పరిసర ప్రాంతాల్లో ఎవరు లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. ఈ విషయం తెలుసుకున్న జీహెచ్ఎంసీ అధికారులు భవన శిథిలాలను తొలగిస్తున్నారు. అదేవిధంగా గోషామాల్ నియోజవర్గంలో పురాతన భవనాల్లో వ్యాపారాలను కొనసాగిస్తున్న వ్యాపారులు వెంటనే దుకాణాలను ఖాళీ చేసి వెళ్లాల్సిందిగా.. అధికారులు విజ్ఞప్తి చేశారు.

## రాష్ట్రంలో పెరుగుతున్న సీజనల్ వ్యాధులు

- **వాతావరణం కారణంగా పెరుగుతున్న సీజనల్ వ్యాధులు...**
- **తేమ శాతం ఎక్కువగా ఉండడంతో చర్మసమస్యలు కూడా నమోదు...**
- **పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని సూచిస్తున్న వైద్యులు...**

కొన్ని రోజులుగా మబ్బులతో కూడిన వాతావరణం, తరచూ వానల ప్రభావంతో ఆరోగ్య సమస్యలు తీవ్రమవుతున్నాయి. ప్రస్తుత పరిస్థితుల్లో ఖాళీ ప్రదేశాలు మురికికూపాలుగా తయారయ్యాయి. పరిసరాలు అపరిశుభ్రంగా మారాయి. గాలిలో తేమశాతం ఎక్కువగా ఉండడం వల్ల బ్యాక్టీరియా, ఫంగస్, వైరస్ వంటివి వేగంగా వృద్ధి చెందుతున్నాయి. ఇన్‌ఫెక్షన్ సోకి జనం జ్వరాల బారిన పడుతున్నారు. కుటుంబంలోని ఒకరికి జర్వం సోకితే ఇంటిల్లిపాదికి వ్యాప్తి చెందుతుంది. వృద్ధులు, పిల్లలు ఆయా సమస్యలతో ఎక్కువగా ఆసుపత్రులను సంప్రదిస్తున్నారు. మరోవైపు డెంగీ కేసులు కూడా పెరుగుతున్నాయి. దోమల రాకుండా నీళు ఉండకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి. నీళ్లు ఆగకుండా చూసుకోవాలి.

మిగితా 7లో...

## చనిపోయిన ఓటర్లతో టీ తాగే ఛాన్స్
## ఇచ్చిన ఈసీకి థాంక్స్



**-రాహుల్ వ్యంగ్యాస్త్రం...**

**తెలంగాణస్టేట్ బ్యూరో, భాస్కర్ చారి, ఆగస్టు 14( మనవార్త)** బిహార్‌లో ఓటర్ల జాబితాలో లోపాలపై లోక్‌సభ ప్రతిపక్షనేత, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్ర విమర్శలు చేశారు. చనిపోయిన ఓటర్లతో చాయ్ తాగానంటూ తాజాగా 'ఎక్స్' వేదికగా ఓ వీడియో పోస్ట్ చేశారు. ఈ ప్రత్యేకమైన అనుభవాన్ని అందించినందుకు ఎన్నికల సంఘానికి ధన్యవాదాలు అంటూ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. బతికి ఉన్నప్పటికీ, బిహార్ ముసాయిదా ఓటరు జాబితాలో మృతి చెందినట్లు'గా తేలిన పలువురు ఓటర్లను రాహుల్ గాంధీ దిల్లీలోని తన నివాసానికి పిలిపించి మాట్లాడారు. అనంతరం దీనికి సంబంధించిన వీడియోను పోస్ట్ చేశారు. జీవితంలో అనేక ఆసక్తికర అనుభవాలు ఉన్నప్పటికీ, 'చనిపోయిన' వారితో టీ తాగే ఛాన్స్ ఎప్పటికీ రాలేదు. ఈ ప్రత్యేక అనుభవం కల్పించిన ఎన్నికల సంఘానికి ధన్యవాదాలు అని రాసుకొచ్చారు. బిహార్‌లో ఓట్లను చోరీ కానివ్వబోమని తెలిపారు.

## తృటిలో తప్పిన
## ఘోర ప్రమాదం



- 20 మంది ఉద్యోగస్థులు క్షేమం

పాలమూరు : జిల్లాలో ఘోర ప్రమాదం తృటిలో తప్పింది. ఈ ఘటనలో 20 మంది ఉద్యోగస్థులు క్షేమంగా బయటపడ్డారు. మహబూబ్‌నగర్ జిల్లా దివిటిపల్లి జాతీయ రహదారిపై జరిగిన వివరాలు ఇలా ఉన్నాయి . జాతీయ రహదారి నుంచి ఐటీ ఆఫీసు వెళ్లే మార్గంలో తెల్లవారుజామున నిన్న రాత్రి కురిసిన భారీ వర్షానికి దివిటిపల్లి చెరువు అలుగు పారింది. ఒక్కసారిగా నీళ్లు రోడ్డు పైకి వచ్చాయి. దయం అమర్‌రాజ బ్యాటరి కంపెనీ బస్ ఆ మార్గంలో వెళుతున్న సమయంలో ఒక్కసారిగా రోడ్డు కుంగి బస్సు ముందరి భాగం నీళ్లలో పడింది. ఆ సమయంలో దాదాపు 20 మంది ఉద్యోగస్థులుండగా ఎమర్జెన్సీ డోర్ ద్వారా సురక్షితంగా బయటపడ్డారు. కొందరికి చిన్నపాటి గాయాలు అయ్యాయి. వారిని వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. గురువారం మధ్యాహ్నం క్రేన్ సహాయంతో బస్సును బయటకు తీశారు.

## మావిళ్ళ వారి వివాహ మహోత్సవంలో పాల్గొన్న

### తెలంగాణ జర్నలిస్ట్ మీడియా యూనియన్ నాయకులు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 14 (మన వార్త ప్రతినిధి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. లక్ష్మీదేవిపల్లి మండల కేంద్రంలోని. కారుకొండ గ్రామపంచాయతీ లోని. శ్రీనిధి ఫంక్షన్ హాల్ లో మావిళ్ళ లింగయ్య కుమారుడైన మావిళ్ళ శ్రీకాంత్ మహోత్సవంలో పాల్గొని. వధూవరులను ఆశీర్వదించి. నిండా నూరేళ్ళు చల్లగా ఉండాలని. ఆ దేవాది దేవుని కోరుకుంటున్న. కొప్పుల రమేష్. ఈ యొక్క వివాహ మహోత్సవంలో పాల్గొన్న. కురుమెల్ల శంకర్. టిఆర్ఎస్ యువజన నాయకుడు. తరాల మహేష్ యాదవ్. జక్కుల ఫాల్గుణ. కత్తి బాలకృష్ణ. సునీల్మావిళ్ళ వారి వివాహ మహోత్సవంలో పాల్గొన్న తెలంగాణ జనరేషన్ మీడియా యూనియన్ నాయకులు.

## సింగభూపాలెం ప్రాజెక్టు కాలువలకు నూతన జీవం



**-ఇరిగేషన్ శాఖ చొరవ రైతుల పంటలకు పునరుజ్జీవం..**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 14 (మనవార్త ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండలంలోని సింగభూపాలెం ప్రాజెక్టు కింద కాలువల పూడికలు తొలగిస్తూ, మరమ్మత్తు పనులను ఇరిగేషన్ శాఖ ప్రారంభించింది. రైతుల డిమాండ్‌పై వేగంగా స్పందించిన అధికారుల చర్యలు తీసుకోవడంతో కాలువల్లో మళ్లీ నీరు ప్రవహిస్తోంది.రైతులు పంటలకు సమయానికి నీరు అందడంతో దిగుబడి పెరుగుదల, సాగు ఖర్చుల తగ్గింపు, పంట నాణ్యత మెరుగుదల వంటి లాభాలు పొందనున్నట్లు తెలిపారు. అధికారులు ఈ చర్యలు శాశ్వత పరిష్కారానికి దోహదం చేస్తాయని రైతులు అభిప్రాయపడ్డారు.

## సుజాతనగర్ కార్పొరేషన్ ఆఫీసులో సమాచార హక్కు బోర్డులు గల్లంతు




**-పారిశుధ్య లోపాలు, నీటి సమస్యలపై ప్రజల ఆవేదన..**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఆగస్టు 12 (మన వార్తా ప్రతినిధి):**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండలం గ్రామపంచాయతీని కార్పొరేషన్‌గా మార్చినా, మున్సిపల్ అధికారులు వివరాలతో కూడిన సమాచార హక్కు చట్టం బోర్డులు ఇప్పటికీ ఏర్పాటు చేయకపోవడంతో ప్రజలు సమస్యలను ఎవరికి చెప్పాలో తెలియక అయోమయంలో ఉన్నారు.సుజాతనగర్ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 15 నెలలు గడిచినా, మిషన్ భగీరథ నీరు రాని ప్రాంతాలు ఇప్పటికీ కార్పొరేషన్‌లో కనిపిస్తున్నాయి. పారిశుధ్య లోపాలు, దోమల మందు పిచికారి లేకపోవడం, చెత్త తొలగింపులో నిర్లక్ష్యం ప్రజలను తీవ్రంగా ఇబ్బంది పెడుతున్నాయి.రాబోయే రోజుల్లో డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి వ్యాధుల విపత్తు తలెత్తకుండా ప్రతి గ్రామంలో పర్యటించి తక్షణ చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులను ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## మంత్రి శ్రీధర్ బాబుకు ప్రతిష్టాత్మక గుర్తింపు



**-హర్షం వ్యక్తం చేసిన మానకొండూరు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు అంతగిరి వినయ్ కుమార్..**

**ఇల్లంతకుంట,ఆగస్టు 14 (మన వార్త ప్రతినిధి):**

రాష్ట్ర ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు ప్రతిష్టాత్మక గుర్తింపు లభించింది.అనలిటిక్స్ ఇండియా మ్యాగజైన్ తాజాగా ప్రకటించిన 'ఇండియాస్ 100 మోస్ట్ ఇన్ఫ్లుయెన్షియల్ పీపుల్ ఇన్ ఏఐ %-% 2025' జాబితాలో ఆయన పేరు చోటు దక్కించుకుంది. ఈ సందర్భంగా మానకొండూర్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు అంతగిరి వినయ్ కుమార్ ఆనందం వ్యక్తం చేశారు.సమర్థవంతమైన నాయకత్వం,నూతన ఆవిష్కరణలకు ప్రోత్సాహం అందిస్తూ,భారత్‌ను ఏఐ రంగంలో అగ్రగామిగా తీర్చిదిద్దడంలో శ్రీధర్ బాబు చేస్తున్న కృషి విశేషమని,అందుకే ఈ ప్రతిష్టాత్మక జాబితాలో స్థానం పొందారని ఆయన పేర్కొన్నారు.

## భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**-కోహెడ ఎస్సై అభిలాష్...**

**కోహెడ, ఆగష్టు14,మన వార్త ప్రతినిధి(రాజేందర్)**

సిద్దిపేట జిల్లా కోహెడ మండలం ప్రజలకు ఎస్సై అభిలాష్ తగు సూచనలు చేశారు.భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు హొఅప్రమత్తంగా ఉండాలని,అవసరం అయితే తప్ప బయటకు రావద్దని, రైతులు పొలాల దగ్గరకి వెళ్ళినప్పుడు కరెంట్ వైర్ల పట్ల జాగ్రత్తగా ఉండాలని, ఏదైనా సమస్య ఉంటే విద్యుత్ అధికారులకు సమాచారం ఇవ్వాలని,భారీ వర్షాలు కురుస్తున్నందున విద్యుత్ స్తంభాలు,వైర్లకు తాకకుండా తగు జాగ్రత్తలు ప్రజలు తీసుకోవాలని,భారీ వర్షాల వల్ల ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు,వంకలు,చెరువులు వద్ద వరద ప్రవాహం అధికంగా ఉన్న చోట హొవద్దకి ఎవరు వెళ్లవద్దని,వర్షం నీటి వల్ల రోడ్డుపై వాహనాలు స్కిడ్ అయ్యే ప్రమాదం ఉన్నందున,పరిమిత వేగంతో వాహనాలు నడపాలని సూచించారు.పిల్లలు,యువకులు చెరువులు,కాలువల దగ్గరకు సెల్ఫీలు తీసుకోవడానికి,ఈత కొట్టడానికి వెళ్లకుండా తల్లిదండ్రులు దృష్టి సారించాలని,శిథిలావస్థలో ఉన్న ఇండ్లలో ఉండకూడదని,వర్షం సమయంలో చెట్ల కింద ఉండటం వల్ల పిడుగుపాటుకు గురయ్యే అవకాశం ఎక్కువగా ఉందని, అందువల్ల చెట్లకింద ఉండరాదని, ముఖ్యంగా చేపలు పట్టుటకు,పశువులను మేపడానికి బయటకి వెళ్లకూడని,అత్యవసరమైతే వెంటనే డయల్ 100 కి సంప్రదించాలని తెలిపారు.

## ములుగు మండల బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా తిరంగ ర్యాలి

**గజ్వేల్ ఆగస్టు 14 మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా ములుగు మండలం ఆర్విఎం హాస్పిటల్ నుండి రాజీవ్ రహదారి మెయిన్ రోడ్డు వరకు గురువారం బిజెపి ఆధ్వర్యంలో తిరంగా ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన సిద్దిపేట జిల్లా బిజెపి అధ్యక్షుడు బైరి శంకర్ ముదిరాజ్ మాట్లాడుతూ అందరికీ ముందస్తు స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపి, ప్రతి ఒక్కరు దేశభక్తి కలిగి ఉండాలని, భారత ప్రధాని నరేంద్ర మోడీ సారధ్యంలో దేశం గణనీయమైన అభివృద్ధి సాధిస్తుందని, అన్నారు ములుగు మండల బిజెపి ఆధ్వర్యంలో ఆర్విఎం హాస్పిటల్ నుండి అత్యంత ఘనంగా తిరంగా ర్యాలీ నిర్వహించడం అభినందనీయమని అన్నారు ఈ కార్యక్రమంలో ములుగు మండల బిజెపి ఇంచార్జ్ నందన్ గౌడ్,బీజేపీ మండల అధ్యక్షుడు లక్ష్మణ్ గౌడ్,మాజీ అధ్యక్షుడు పల్లె రమేష్ యాదవ్, కట్ట భాగ్యలక్ష్మి, పంజాల అశోక్ గౌడ్,సురేష్,హరికృష్ణ,కిట్టు యాదవ్,ఆనంద్,ప్రవీణ్ గౌడ్, ఆర్విఎం హాస్పిటల్ అధ్యాపకులు,డాక్టర్స్, విద్యార్థిని విద్యార్థులు తదితరులుహొపాల్గొన్నారు

## జనప్రియ ఆర్కేడ్ విల్లా ఆర్చిడ్స్ కాలనీల వర్షపు నీటి ముంపు సమస్యపై జిహెచ్ఎంసి అధికారుల ప్రత్యక్ష పరిశీలన



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 14 మన వార్త :** అల్వాల్ జిహెచ్ఎంసి పరిధిలోని 133 డివిజన్ కౌకూర్ లో ఆర్కేడ్,విల్లా ఆర్చిడ్స్ కాలనీలలో వర్షపు వర్ధ నీటి ముంపు సమస్యపై మైనంపల్లి హనుమంతరావు ఆదేశాల మేరకు జిహెచ్ఎంసి అధికారులు ప్రత్యక్షంగా పరిశీలించారు.ప్రతి సంవత్సరం భారీ వర్షాల సమయంలో ఆర్మీ 4వ బెటాలియన్ కోటేశ్వర్ దేవాలయం, సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ హకింపేట్ ప్రాంతాల నుండి భరత్‌నగర్ మీదుగా వచ్చే వర్షపు వర్ధ నీరు విల్లా ఆర్చిడ్స్ మరియు జనప్రియ ఆర్కేడ్ కాలనీల సెల్లార్‌లలో చేరి పూర్తిగా ముంచేస్తుంది. దీనివల్ల నివాసితులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.అధికారుల పరిశీలన ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం కనుగొనడానికి, మైనంపల్లి హనుమంత్ రావు ఆదేశాలతో జిహెచ్ఎంసి డిప్యూటీ ఇంజనీర్ రఘు,వర్క్ ఇన్స్పెక్టర్ హరికృష్ణ, కాలనీ వాసులతో కలిసి ప్రదేశాన్ని పూర్తి స్థాయిలో పరిశీలించారు. వర్షపు నీటి ప్రవాహం మార్గం, డ్రైనేజ్ కనెక్టివిటీ, మరియు అడ్డంకులపై సవివరంగా సమీక్ష చేపట్టారు.స్థానిక నాయకుల సహకారం ఈ కార్యక్రమానికి 133 డివిజన్ కార్పొరేటర్ జితేంద్రనాథ్ పూర్తి సహకారం అందించారు. స్థానికుల ఆవేదనను విని, సమస్య పరిష్కారానికి తగిన ప్రణాళికలు రూపొందించేందుకు అధికారులు హామీ ఇచ్చారు.కాలనీ వాసులుమాట్లాడుతూ,ప్రతి సంవత్సరం మేము ఈ సమస్యతో ఇబ్బందులు పడుతున్నాం. వర్షం పడిన వెంటనే సెల్లార్‌లలో నీరు చేరి మా వాహనాలు, గృహ సామగ్రి నష్టపోతుంది. ఈసారి శాశ్వత పరిష్కారం రావాలని ఆశిస్తున్నాం అని తెలిపారు.సామాజిక సేవకుని కృతజ్ఞతలు ఈ కార్యక్రమానికి మద్దతు ఇచ్చిన అందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతూ, అల్వాల్ సర్కిల్ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సామాజిక సేవకుడు తుడిమెళ్ల మల్లికార్జున్ సమస్య పరిష్కారం కోసం ఎల్లప్పుడూ ప్రజలతో ఉంటానని తెలిపారు.

## బీడీ కార్మికుల పిల్లలకు ఉపకార వేతనాలు అందేలా చర్యలు, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్



**రాజన్న సిరిసిల్ల జిల్లా , ఆగస్టు 14 (మన వార్త ప్రతినిధి )** జిల్లాలోని బీడీ కార్మికుల పిల్లలకు ఉపకార వేతనాలు అందేవిదంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ తెలిపారు.గురువారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నేషనల్ స్కాలర్ షిప్ స్కీమ్ క్రింద వీడియో కార్మికుల పిల్లలకి అందించే ఉపకార వేతనాల పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు.ఈ సందర్భంగా, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ, కేంద్ర కార్మిక శాఖ ద్వారా బీడీ కార్మికులు, లైమ్ స్టోన్ %డ% డోలో మైట్ ఖనిజాల కార్మికులు, మైకా మైనింగ్ కార్మికులు, ఐరన్ ఓర్ , క్రోమ్ ఓర్ మైనింగ్ కార్మికులు, సినీ కార్మికుల పిల్లలకు ఉపకార వేతనాలు చెల్లించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. సిరిసిల్ల జిల్లా పరిధిలో బీడీ కార్మికుల పిల్లలందరికీ ఉపకార వేతనాలు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. 6 నెలల పాటు బీడీ కార్మికులుగా పని చేసిన వారు, వార్షిక ఆదాయం 1,20,000 లోపు ఉన్న వారు ఈ పథకానికి అర్హులుగా ఉంటారని అన్నారు. నేషనల్ స్కాలర్ షిప్ క్రింద 1 నుంచి 4వ తరగతి చదివే పిల్లలకు వెయ్యి రూపాయలు, 5 నుంచి 8వ తరగతి చదివే పిల్లలకు 1500, 9 నుంచి 10వ తరగతి చదివే పిల్లలకు 2 వేల రూపాయలు, ఇంటర్ పిల్లలకు 3 వేల రూపాయలు, డిగ్రీ, పిజి డిప్లమా కోర్సుల చదివే పిల్లలకు 6 వేల రూపాయలు, ఐటిఐ పాలిటెక్నిక్ చదివే పిల్లలకు 8 వేల రూపాయలు, ప్రొఫెషనల్ డిగ్రీ కోర్సులు చేసే పిల్లలకు 25 వేల రూపాయల ఉపకార వేతనం అందుతుందని అన్నారు. 1 నుంచి 10వ తరగతీ వరకు చదివే విద్యార్థులు ఆగస్టు 31 లోపు,ఇంటర్ పై చదువు చదివి విద్యార్థులు అక్టోబర్ 31 లోపు ఉపకార వేతనాల కోసం దరఖాస్తు సమర్పించాల్సి ఉంటుందని అన్నారు. జిల్లాలోని బీడీ కార్మికుల పిల్లలందరూ ప్రీ మెట్రిక్స్ స్కాలర్షిప్ దరఖాస్తులు ఆగస్టు 31 లోపు అందించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో కేంద్ర ఉప సంక్షేమ కమిషనర్ సాగర్ ప్రధాన్ సీనియర్ మెడికల్ ఆఫీసర్లు కేంద్ర సంక్షేమ ఆసుపత్రి డా.మహేందర్, డా.మధుకర్, డా.వెంకటేష్ అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ నజీర్ అహ్మద్ జిల్లా పంచాయతీ అధికారి షరీఫుద్దీన్ అదనాపు డిఆర్డిఏ శ్రీనివాస్ ఎంపీడీవోలు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బృంగి ఆనంద్ కుమార్ కల్వకుర్తిని అవినీతిమయం చేసిన ఘన చరిత్ర నీది




**బిజెపి నాయకులు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మొగిలి దుర్గాప్రసాద్**

**కల్వకుర్తి.ఆగస్టు 14 మన వార్త ప్రతినిధి**

నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి పట్టణంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ప్రెస్ మీట్ నిర్వహించారు,ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు గన్నోజు బాబీదేవ్ మాట్లాడుతూ,క్యాంప్ ఆఫీస్ ఇచ్చింది ప్రజల సమస్యల కోసం కాంగ్రెస్ పార్టీ అడ్డ కాదు,సెటిల్మెంట్లకు అడ్డగా మారింది,కల్వకుర్తి ఎమ్మెల్యే మీరు వచ్చి 20 నెలలు పూర్తి అయింది.కానీఇంతవరకు విద్యార్థులకోసం ఒక గ్రంథాలయాన్నికట్టలేకపోయారు.గ్రంథాలయం పక్కనే బెల్టు షాపులు ఉన్నాయి,వాటి వల్లయువత మత్తు పదార్థాలకుబానిసవుతున్నారు. ఆచారి పై మాట్లాడితే ఎమ్మెల్యేగా మీరు మాట్లాడండి కానీ ఎవరో మాట్లాడితే మేము సహించాంఅంటూమండిపడ్డారు,అదేవిధంగా బిజెపి పార్టీ రాష్ట్ర కౌన్సిలర్ మొగిలి దుర్గాప్రసాద్ మాట్లాడుతూ మేము వ్యక్తిగత విమర్శలు చేస్తే కాంగ్రెస్ పార్టీ నాయకులు కల్వకుర్తిలో తిరగలేరు. గ్రామపంచాయతీకి చెందిన ప్లాట్లను అమ్ముకున్న ఘన చరిత్ర బృంగి ఆనంద్ కుమార్ ది ఇక్కడైతే ప్రభుత్వపరమైన స్థలాలను అబ్జా చేశాడో అక్కడే చర్చకు సిద్ధం బృంగి ఆనంద్ కుమార్ చర్చకు నువ్వు సిద్ధమేనారాజకీయంగా మేము విమర్శలు చేస్తే మీరు వ్యక్తిగతంగా విమర్శలు చేస్తారా ఇది ఎంతవరకు సమంజసం.బృంగి ఆనంద్ కుమార్ సర్పంచ్ గా ఉన్న రోజుల్లో ఎంతో కల్వకుర్తి పట్టణాన్ని అవినీతి మయంగా మార్చిన ఘన చరిత్ర నిధి గ్రామ పంచాయతీకి చెందిన ప్లాట్లను తిరిగి ప్రభుత్వానికి అప్పుజెప్పాలనీ అంతవరకు తమ పోరాటం ఆగదని బృంగి ఆనంద్ కుమార్ నువ్వు అమ్మిన ప్లాట్ల దగ్గరికి ప్రతి బిజెపి నాయకుడు వెళ్లి చర్చ పెడతామని చర్చకు నువ్వు సిద్ధమా బృంగి ఆనంద్ కుమార్ బహిరంగ చర్చకు మేము రెడీ అంటూ బిజెపి పార్టీ రాష్ట్ర కౌన్సిలర్ మొగిలి దుర్గాప్రసాద్ హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో సీనియర్ బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## సింగరేణికాంట్రాక్ట్ కార్మికులకు కనీస సౌకర్యాలు కల్పించాలిఏఐటీయూసీ ఆధ్వర్యంలోకాంట్రాక్ట్ కార్మికుల నిరసన



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 14( మన వార్తా ప్రతినిధి )**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెంసింగరేణి కొత్తగూడెం కార్పొరేట్ పరిధిలో గల ఇల్లందు బంగ్లోస్ వద్ద పనిచేస్తున్న కాంట్రాక్ట కార్మికులకు డిస్ట్రిబ్యూషన్ పాయింట్ వద్ద షెడ్డును, బాత్రూం సౌకర్యాలను తక్షణమే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కాంట్రాక్ట్ కార్మికులు గురువారం నాడు ధర్నా చేసి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్- ఏఐటియుసి కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య, ఉపాధ్యక్షులు కే డబ్ల్యు కిష్టాఫర్ లు మాట్లాడుతూ సింగరేణిలో అత్యున్నతస్థాయి అధికారులు ఉండే ఇల్లందు బంగ్లోస్ వద్ద పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు కనీస సౌకర్యాలను కల్పించాలని ఏఐటియుసి ఆధ్వర్యంలో గత ఐదు, ఆరు నెలల క్రితమే రిప్రజెంటేషన్ చేసి అధికారుల దృష్టికి తీసుకుపోయినప్పటికీ పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ఎండాకాలం, చలికాలం, మరియు వర్షాకాలంలో సైతం ఉదయం పూట డిస్ట్రిబ్యూషన్ పాయింట్ వద్ద సరైన సౌకర్యాలు లేక కాంట్రాక్ట్ కార్మికులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంట్రాక్ట్ కార్మికులు పాల్వంచ, మంచిగంటి నగర్, బొమ్మనపల్లి, అని శెట్టిపల్లి, లక్ష్మీదేవి పల్లి, ప్రశాంతినగర్, చాతకొండ, జయశంకర్ కాలనీ తదితర సుదూర ప్రాంతాల నుంచి అనేకమంది మహిళా కార్మికులు వచ్చి డిస్ట్రిబ్యూషన్ పాయింట్ వద్ద డిస్ట్రిబ్యూషన్ అయ్యేంతవరకు ఉండడానికి షెడ్డు లేదని, అలాగే బాత్రూం సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులను ఇబ్బంది పడుతూ అసౌకర్యానికి గురవుతున్నారని అన్నారు.తక్షణమే కార్పొరేట్ సివిల్ అధికారులు ఈ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు జి రంజిత్, వై రాజు, చుక్కయ్య,ఆదిలక్ష్మి, మణెమ్మ,రాజేష్,విజయ్, వెంకటేశ్వర్లు,రాము, ధనలక్ష్మి,రోజా,రాజేశ్వరి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ విద్యాధరి క్షేత్రంలో కల్వ సుజాత ప్రత్యేక పూజలు



**గజ్వేల్ ఆగస్టు 14 మన వార్త ప్రతినిధి** ప్రసిద్ధ వర్గల్ శ్రీ విద్యాధరి క్షేత్రంలో గురువారం సాయంత్రం రాష్ట్ర ఆర్య వైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ మర్యాదలతో ఆమెకు స్వాగతం పలకగా, అనంతరం వేద పండితులు కల్వ సుజాతను శేష వస్త్రంతో సత్కరించి అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. చదువుల తల్లి శ్రీ విద్యా సరస్వతి అమ్మవారిని దర్శించుకోవడం అదృష్టంగా భావిస్తుండగా, ఆమె ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని ఈ సందర్భంగా కల్వ సుజాత ఆకాంక్షించారు. ముఖ్యంగా ప్రశాంత వాతావరణంలో అమ్మవారిని దర్శించుకోవడం ఎంతో సంతృప్తి కలిగించగా, క్షేత్ర అభివృద్ధికి శ్రమిస్తున్న సిద్ధాంతి చంద్రశేఖర శర్మ నేతృత్వంలో ఆలయ%శీ% మరింత దినదినాభివృద్ధి చెందాలని అన్నారు. అంతేకాకుండా పేదల సంక్షేమానికి కృషి చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డిపై అమ్మవారి చల్లని చూపులు ఉండాలని వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## బాలికపై అత్యాచార యత్నం చేసిన నిందితునికి జైలు శిక్ష

**జహీరాబాద్, ఆగష్టు 14 (మన వార్త):** మైనర్ బాలిక పై అత్యాచార యత్నం చేసిన నిధితునికి 5 సంవత్సరాల జైలు శిక్ష తో ఓటు 10 వేల రూపాయల జరిమానా విధించినట్లు చిరాగ్ పల్లి సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కె రాజేందర్ రెడ్డి ప్రకటనలో తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం జహీరాబాద్ నియోజకవర్గం చిరాగ్ పల్లి పోలీస్ స్టేషన్ పరిది తండా నిందితుడు రాథోడ్ సంజీవ్ అదే తండా కు చెందిన ఒంటరి మైనర్ బాలిక (14) పై 7 జులై 2020 మధ్యాహ్నం బలవంతంగా అత్యాచార యత్నం చేశాడు. బాలిక అల్లరి చేయగా, ఎవరికైనా చెపితే చంపేస్తానని బాలికను భయపెట్టి నిందితుడు పారిపోయాడు. అట్టి వ్యక్తి పై చట్ట రీత్యా చర్యలు తీసుకోవాలని చిరాగ్ పల్లి పోలీస్ స్టేషన్లో పిర్యాదు రాగ, అప్పటి ఎస్ఐ కె గణేష్ కేసు నమోదు చేసి, విచారణ చేపట్టి న్యాయ స్థానంలో ఛార్జ్ షీట్ దాఖలు చేశారు. కోర్టులో జరిగిన న్యాయవాదుల వాదోప వాదాల అనంతరం స్పెషల్ పోక్సో కోర్టు న్యాయ మూర్తి జయంతి నిందితుడికి శిక్ష విధిస్తూ తీర్పు వెల్లడించారు. నిందితుడికి శిక్ష పడేలా కృషి చేసిన అధికారులను జిల్లా ఎస్పీ అభినందించినట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

## దవాఖానకి వెళ్లే దారి సరిచేయండి



**-మండల బీజేపీ మాజీ అధ్యక్షులు నాగసముద్రాల సంతోష్..**

**ఇల్లంతకుంట,ఆగష్టు 14 (మన వార్త ప్రతినిధి):**

ఇల్లంతకుంట మండల కేంద్రంలోని పల్లె దవాఖానాకు వెళ్లే రహదారి బాగా దెబ్బతిన్న కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మాజీ బీజేపీ మండల అధ్యక్షులు నాగసముద్రాల సంతోష్ గురువారం ఒక ప్రకటనలో తెలియజేశారు.అత్యవసర పరిస్థితుల్లో రోగులు,వృద్ధులు,గర్భిణీలు వైద్యసేవలు పొందడంలో సమస్యలు ఎదుర్కొంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ప్రత్యేకించి వర్షాకాలంలో పరిస్థితి మరింత దారుణమై,రోగులను తరలించడం దాదాపు అసాధ్యమవుతోందని సంతోష్ అన్నారు.రోజూ వందలాది మంది ఈ దవాఖానాకు వస్తున్నారని,ఎప్పుడైనా ప్రమాదం జరుగుతుందేమో అన్న భయం ప్రజల్లో నెలకొంది.ప్రజల ప్రాణాలను కాపాడే పల్లె దవాఖానాకు సులభమైన శాశ్వత రహదారి ఏర్పాటుకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన సంబంధిత అధికారులను కోరారు.

## భారీ వర్షాల కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి




**చిన్న శంకరంపేట ఆగష్టు 14 (మన వార్త ప్రతినిధి)**

వాతావరణ శాఖ ఆదేశాల మేరకు మండలంలో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడే సూచన ఉందని ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని తహశీల్దార్ మాలతి తెలిపారు, చిన్న శంకరంపేట మండల కేంద్రంలోని స్థానిక రెవెన్యూ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో తహశీల్దార్ మాలతి మాట్లాడుతూ మండలంలో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడే సూచన ఉన్నదని ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని అత్యవసర సమయంలోనే బయటకు వెళ్లాలని ఆమె తెలిపారు, చిన్నపిల్లలు వృద్ధులు అసలే బయటకు రావద్దని వర్షం పడే సమయంలో చెట్ల కింద విద్యుత్ స్తంభాల కింద ఉండకూడదని ఆమె తెలిపారు, ఎవరైనా పూరి ఇళ్లలో నివసిస్తే జాగ్రత్తగా ఉండాలని ఇల్లు కూలిపోయే పరిస్థితిలో ఉంటే రెవెన్యూ శాఖ లేదా పోలీస్ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలని ఆమె సూచించారు, వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించడం జరుగుతుందని, ఏదైనా ప్రమాదం సంభవిస్తే 9346999268 నెంబర్ కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని ఆమె సూచించారు.

## బీజేపీ మహిళా కార్యకర్తలపై అసత్య ప్రచారం



**-అల్వాల్ బీజేపీ తీవ్ర ఆగ్రహం...**

**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 14 మన వార్త** :అల్వాల్ ప్రాంతంలోని భారతీయ జనతా పార్టీ మహిళా కార్యకర్తలు సుజాత, పద్మినీలపై గత వారం రోజులుగా కొన్ని వ్యక్తులు వాట్సాప్ గ్రూప్‌లలో అసత్య ప్రచారాలు చేస్తూ, వారి గౌరవాన్ని దెబ్బతీసే ప్రయత్నం చేస్తున్నారు. ఈ దుష్ప్రచారాలపై బీజేపీ కార్యకర్తలు తీవ్రంగా స్పందించారు. మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రావణ్ ఆధ్వర్యంలో బీజేపీ నేతలు, కార్యకర్తలు అల్వాల్ పోలీస్ స్టేషన్‌ను కలసి అధికారికంగా ఫిర్యాదు నమోదు చేశారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రావణ్ మాట్లాడుతూ.మహిళలు అని కూడా చూడకుండా, ఆధారాలు లేకుండా వ్యక్తిత్వ హననం చేయడం పూర్తిగా తప్పు. పార్టీకి అంకితభావంతో పని చేసే మహిళా కార్యకర్తలపై ఇలాంటి దాడులు మేము సహించము. వెంటనే ఈ అసత్య ప్రచారాలు ఆగకపోతే పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తాం అని హెచ్చరించారు.అలాగే, ఈ దుష్ప్రచారాల వెనుక ఉన్న వ్యక్తులను గుర్తించి, చట్టపరంగా కఠిన చర్యలు తీసుకునే వరకు పోరాటం కొనసాగిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బక్క నాగరాజ్, జాజ్ల గౌరి, సుదర్శని, ఆనంద్ గోలేకర్, రాజేష్ యాదవ్, ఆనంద్, అజిత్ సాయి, మల్లికార్జున్ గౌడ్, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## గుర్రం వారి పల్లి లో ప్రభుత్వం కేటాయించిన భూమిలో మొక్కలు నాటే కార్యక్రమం



**వేములవాడ , ఆగస్టు 14 (మన వార్త ప్రతినిధి )**

ఆర్ అండ్ ఆర్ కాలనీ గుర్రం వారి పల్లి గ్రామ శివారులో గల ప్రభుత్వ భూమిలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సహకారంతో మరియు ప్రభుత్వ అధికారి ఎంపీడీవో రాజు మలపత్ర, చేతుల మీదుగా కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది, ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు కంది రాజిరెడ్డి, మరియు గ్రామ సభ్యులు గుర్రం లక్ష్మారెడ్డి, తడకమడ్ల హరి రెడ్డి, తడకమడ్ల రామ్ రెడ్డి, మరియు నాగారం కొమరవ్వ, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు భోజన పాత్రలు,బహుమతుల పంపిణీ



**ఇల్లంతకుంట ఆగస్టు 14 (మన వార్తా ప్రతినిధి):**

ఇల్లంతకుంట మండలంలోని కందికట్కూరు గ్రామంలో ఎస్సీ కాలనీ రైలు బడి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు గురువారం గ్రామ మాజీ సర్పంచ్ ముత్యం అమర్ గౌడ్ 30 భోజన పాత్రలు,ఆటల పోటీల కోసం రూ. 2,000 విలువైన బహుమతులు పంపిణీ చేశారు.అలాగే,కరీంనగర్ నారాయణ ఫౌండేషన్ విద్యార్థులకు ఉచిత ఐడీ కార్డులను అందజేసింది.ఈ సందర్భంగా అమర్ గౌడ్ మాట్లాడుతూ ప్రస్తుత ఉపాధ్యాయుల పనితీరును ప్రశంసిస్తూ,విద్యార్థుల అభివృద్ధికి ప్రైవేట్ పాఠశాలలకు ఏమాత్రం తీసిపోని విధంగా సేవలు అందిస్తున్నారని అభినందించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బద్దం రవీందర్ రెడ్డి,ఉపాధ్యాయుడు అనువోజు రాజు,నారాయణ ఫౌండేషన్ ప్రతినిధి ప్రదీప్,అంగన్వాడీ టీచర్ లక్ష్మి,అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు,గ్రామ ప్రముఖులు,తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పేట్‌బషీర్ బాగ్‌లో “వజ్రా టీవీఎస్ షోరూమ్” ఘన ప్రారంభం



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 14 మన వార్త :** పేట్‌బషీర్ బాగ్, కొంపల్లి ప్రాంతంలో వజ్రా టీవీఎస్ షోరూమ్ కొత్తగా ప్రారంభమైంది. మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి సంయుక్తంగా రిబ్బన్ కట్ చేసి షోరూమ్‌ను ప్రారంభించారు.ఈ సందర్భంగా ప్రోప్రైటర్ దినేష్ కుమార్, వెంకటస్వామి కి ఎమ్మెల్యేలు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. మోడ్రన్ డిజైన్‌తో, విస్తృత వాహన మోడళ్లతో షోరూమ్ వినియోగదారులకు ఉత్తమ సేవలు అందిస్తుందని వారు ఆకాంక్షించారు.ప్రారంభోత్సవంలో జబర్దస్త్ సినీ నటి వర్ష ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. అలాగే సామాజిక కార్యకర్త మండల రాధాకృష్ణ, బీఆర్ఎస్ నాయకులు జె.ఏ.సి వెంకన్న, మేకల రాము యాదవ్, సాయి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.ప్రాంత ప్రజలు, బైక్ అభిమానులు పెద్ద ఎత్తున హాజరై షోరూమ్ ప్రారంభోత్సవాన్ని విజయవంతం చేశారు.

## యూరియా కోసం రైతులు ఆందోళన చెందవద్దు...

**-మండల వ్యవసాయ అధికారి లక్ష్మీ ప్రవీణ్..**

**చిన్న శంకరంపేట ఆగష్టు 14 (మన వార్త ప్రతినిధి)**

రైతులకు సరిపడా యూరియా ఉన్నదని యూరియా కోసం రైతులు ఎలాంటి ఆందోళన చెందకూడదని మండల వ్యవసాయ అధికారి లక్ష్మీ ప్రవీణ్ తెలిపారు ఈ సందర్భంగా గురువారం చిన్న శంకర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మండల వ్యవసాయ అధికారి లక్ష్మీ ప్రవీణ్ మాట్లాడుతూ మండలంలో యూరియా కొరత లేదని మరో రెండు రోజుల్లో నాలుగు సొసైటీలకు యూరియా రావడం జరుగుతుందని, యూరియా కోసం రైతులు ఎలాంటి ఆందోళన చెందకూడదని ఆయన తెలిపారు. అదే విధంగా మొదటి దఫా యూరియా వాడిన రైతులు రెండో దఫా నానో యూరియా స్ప్రే చేసుకోవాలని ఆయన తెలిపారు. ఎకరం పొలానికి అర లీటర్ నానో యూరియా స్ప్రే చేస్తే ఒక యూరియా బస్తా వాడితే పొలానికి ఎంత బలమో అర లీటరు నానో యూరియా అంత బలం ఇస్తుందని రైతులు రెండో దఫా నానో యూరియా స్ప్రే చేసుకోవాలని ఆయన తెలిపారు.

## ప్రాథమిక పాఠశాలలకు టై,బెల్టులు,ఐడీ కార్డుల పంపిణీ



**ఇల్లంతకుంట ఆగస్టు 14 (మన వార్త ప్రతినిధి):**

ఇల్లంతకుంట మండలంలోని గాలిపల్లి,జవారిపేట,పత్తికుంటపల్లి,పారువెల్ల ప్రాథమిక పాఠశాలల్లో గురువారం పదవ తరగతి 1989-90 బ్యాచ్ పూర్వ విద్యార్థులు..ప్రాథమిక పాఠశాలలలో విద్యార్థులకు ఉచిత టై,బెల్టులను పంపిణీ చేశారు.అలాగే నారాయణ ఫౌండేషన్ సహకారంతో ఉచిత ఐడీ కార్డులు కూడా అందజేశారు.ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలను బలోపేతం చేయడానికి తమ వంతు సహకారం ఎల్లప్పుడూ అందిస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు,పూర్వ విద్యార్థులు సుధాకర్,రవీందర్ రెడ్డి,ప్రతాప్ రెడ్డి,రాములు,బాలయ్య,మాధవ రెడ్డి,రాజిరెడ్డి,కరుణ,దేవరాములు,నారాయణ ఫౌండేషన్ బాధ్యులు ప్రదీప్,విద్యార్థులుహొపాల్గొన్నారు.

## కీసరమండలంనాగారంమున్సిపాలిటీలోహర్‌ఘర్‌తిరంగాకార్యక్రమం




**కీసర ఆగస్టు 14( మన వార్త ప్రతినిధి)**

హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా,నాగారం మున్సిపాలిటీ లో మేడ్చల్ రూరల్ జిల్లా అధ్యక్షులు బుద్ధి శ్రీనివాస్ ఆధ్వర్యంలో విభజన గాయం స్మృతి దినం సందర్భంగా నల్ల బ్యాడ్జీలు ధరించి మౌన ప్రదర్శన నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నాగారం మున్సిపల్ మాజీ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి మాట్లాడుతూ మన భారతీయులకు దేశ విభజన అనేది అత్యంత బాధాకరమైన సంఘటన. అప్పటి కాంగ్రెస్ పార్టీ అనాలోచిత నిర్ణయాల కారణంగా, మన అఖండ భారతదేశంలోని ఒక భాగం విడిపోయి పాకిస్తాన్‌గా మారింది. మన భూభాగాన్ని కోల్పోవడం ప్రతి ఒక్క భారత పౌరుడికి గాయంలాంటిది. ఈ రోజు, ఆ దుర్దినాన్ని స్మృతి దినంగా గుర్తు చేసుకుంటూ, దేశ సమగ్రత కోసం మనం ఎల్లప్పుడూ కట్టుబడి ఉండాలి. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దృఢసంకల్పం వల్ల నేడు భారత్ అన్ని రంగాలలో శక్తివంతమైన దేశంగా ఎదుగుతోంది. ముఖ్యంగా సైనిక రక్షణలో విపరీతమైన ఆయుధ సంపత్తి సమకూర్చి, శత్రుదేశాలకు ధీటుగా సమాధానం ఇస్తోంది. ప్రపంచ దేశాల ముందు భారత్ తలెత్తుకుని గర్వంగా నిలబడేలా చేసిన మోదీ ప్రతి ఒక్క భారతీయుడు మద్దతుగా నిలవాలి.” అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ అసెంబ్లీ కంటెస్టెంట్ ఎమ్మెల్యే ఏనుగు సుదర్శన్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొమ్మిడి శోభా రెడ్డి , మాజీ కౌన్సిలర్లు బుధవరం లక్ష్మీ , బిజ్జా శ్రీనివాస్ గౌడ్ , గొంగల్ల మహేష్ , జిల్లా హర్ గర్ తిరంగా కన్వీనర్ గాలి సంపత్ యాదవ్ , నాగారం మున్సిపల్ అధ్యక్షులు కొండబోయిన నాగరాజు యాదవ్ మరియు జిల్లా నాయకులు వివిధ కార్పొరేషన్ మరియు మున్సిపాలిటీల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద ఆడబిడ్డ వివాహానికి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ సహాయం



**తలకొండపల్లి.ఆగస్టు 14 మనవార్త ప్రతినిధి**

తలకొండపల్లి మండల పరిధిలోని హర్యా నాయక్ తాండ గ్రామ పంచాయితీ పరిధిలోని సూర్య తండాకు చెందిన తల్లి తండ్రి లేని నీరు పేదరాలైన జర్పులవత్ మంజుల వివాహానికి సహాయం చేయాలని గిరిజన ఐక్యవేదిక జిల్లా నాయకులు కుర్ర కృష్ణ నాయక్,ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ ని కోరడంతో,వెంటనే స్పందించి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 100 కేజీల బియ్యాన్ని ట్రస్ట్ సభ్యుల ద్వారా అందించడం జరిగింది..నిరుపేద ఆడపడుచుపెండ్లికిబియ్యాన్నిఅందించినందుకు ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కు,సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ యువ నాయకులు కొర్ర కృష్ణ నాయక్,ఇస్లావత్ హనుమాన్ నాయక్,మాజీ వార్డు సభ్యులు జరుపుల హన్మ,హరియ నాయక్,రవి నాయక్,మల్లేష్ నాయక్,మాన్య రవి,తదితరులు ఉన్నారు.

## వధువు వివాహానికి పుస్తె మట్టెలు,నగదు అందజేసిన నాయకులు



**నిజాంపేట ఆగష్టు 14 (మన వార్త ప్రతినిధి)**

నిజాంపేట మండల కేంద్రానికి చెందిన మామిడాల సరిత కుమార్తె తేజశ్రీ వివాహం స్థానిక రేణుక ఎల్లమ్మ దేవాలయ ఆవరణలో గురువారం జరిగింది. ఈ వివాహానికి కాంగ్రెస్ సీనియర్ నాయకులు పంజా మహేందర్ వధువుకు పుస్తె మట్టేలను అందించారు. అలాగే బిజెపి నాయకుడు చల్మేటి నరేందర్, వధువు కుటుంబ సభ్యులకు 10,000/- రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు నసీరుద్దీన్, మాజీ సర్పంచ్ సంగుస్వామి,చల్మేటి శివప్రసాద్,రామచంద్రం,రాజు తదితరులు పాల్గొన్నారు.

## 108 లో ప్రసవం..తల్లి బిడ్డ క్షేమం




**చందుర్తి. ఆగష్టు 14 (మన వార్త ప్రతినిధి)**

చందుర్తి మండలం సనుగుల గ్రామానికి చెందిన టి. శిరీష(20)కు గురువారం ఆకస్మికంగా ప్రసవ వేదనలు మొదలయ్యాయి.శిరీష కుటుంబ సభ్యులు వెంటనే 108 అంబులెన్స్ సమాచారం అందించారు.స్పందించిన సిబ్బంది ఆసుపత్రికి తరలిస్తుండగా, మార్గమధ్యంలోనే 108 సిబ్బంది విధుల్లో భాగంగా మహిళకు ప్రసవం చేశారు.సమాచారం అందిన వెంటనే స్పందించిన చందుర్తి పీహెచ్ సీ '108' సిబ్బందికి బంధువులు కృతజ్ఞతలు తెలిపారు.ఇద్దరూ ఆరోగ్యంగా ఉన్నారని వైద్య సిబ్బంది తెలిపారు. ఈ సంఘటనపై గ్రామస్థులు అంబులెన్స్ సిబ్బందిని అభినందించారు.

## జిల్లా సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ రోహిత్ రాజ్ ను ముఖ్య అతిథిగా

## ఆహ్వానించిన తెలంగాణ జర్నలిస్టు మీడియా యూనియన్



ఈనెల 23న భద్రాచలం లో గల గిరిజన అభ్యుదయ భవన్ నందు తెలంగాణ జర్నలిస్టు మీడియా యూనియన్ రెండవ మహాసభకు ముఖ్య అతిథిగా ఆహ్వానించడమైనది జర్నలిస్టుల సమస్యలకు తప్పకుండా పరిష్కారానికి నా వంతు సహాయం చేస్తానని పేర్కొన్నారు.తెలంగాణ జర్నలిస్ట్ మీడియా యూనియన్ అధ్యక్షులు కురిమెళ్ళ శంకర్, వర్కింగ్ ప్రెసిడెంట్ జక్కుల పాల్గుణ, ఆర్గనైజింగ్ సెక్రటరీ కొప్పుల రమేష్, ఉపాధ్యక్షులు కత్తి బాలకృష్ణ, భద్రాచలం డివిజన్ అధ్యక్షులు శ్రీమన్నారాయణ జిల్లా ఇన్చార్జ్ సామల ప్రవీణ్, చంద్రగిరి అపర్ణ, పాల్గొన్నారు.

## అక్రమ కట్టడాలకు అడ్డగా మారిన దమ్మాయిగూడ మున్సిపాలిటీ




**కీసర ఆగస్టు 14 (మన వార్త ప్రతినిధి)**

మేడ్చల్ జిల్లా కీసర మండలం దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలోని చీర్యాలలో అనుమతులు లేకుండా జరుగుతున్న ఓ అక్రమ షెడ్డు నిర్మాణం స్థానిక ప్రజల ఆగ్రహానికి కారణమవుతోంది. రాంపల్లి క్రాస్ రోడ్ నుండి కీసర వెళ్లే ప్రధాన రహదారికి ఆనుకుని భారీ స్థాయిలో షెడ్డు నిర్మాణం జరుగుతున్నప్పటికీ, మున్సిపల్ అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు మండిపడుతున్నారు. ఈ అక్రమ నిర్మాణంపై దమ్మాయిగూడ మున్సిపల్ కమిషనర్ మరియు టౌన్ ప్లానింగ్ అధికారులకు పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ ఎటువంటి చర్యలూ తీసుకోలేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. "ప్రధాన రహదారి పక్కనే ఇంత పెద్ద నిర్మాణం జరుగుతున్నా అధికారులకు కనిపించలేదా? లేక చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారా?" అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.అక్రమ నిర్మాణాలకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాల్సిన అధికారులు, వారిని ప్రోత్సహిస్తున్నారని ప్రజలు తీవ్రంగా ఖండిస్తున్నారు. ఇలాంటి అక్రమాలకు సహకరిస్తున్న స్థానిక అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు. మున్సిపల్ అధికారులు త్వరగా స్పందించి, ఈ అక్రమ షెడ్డు నిర్మాణాన్ని నిలిపివేయాలని కోరుతున్నారు.

## పెట్రోల్ పంపులు ఏమైనా అనుమానం వస్తే సమాచారం ఇవ్వండి



**-జిల్లా తూనికలు కొలితల అధికారి సుధాకర్..**

**చేగుంట ఆగష్టు 14 (మన వార్తాప్రతినిధి )**

ఉమ్మడి చేగుంట మండలంలోని మాసాయిపేట సమీపంలో హెచ్పి పెట్రోల్ పంపులు జిల్లా తూనికల కొలతల అధికారి సుధాకర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు, ప్రభుత్వ నిబంధన ప్రకారమే తూనికలు కొలతలు ఉండాలని కొలతలలో ఎలాంటి అవకతవకలు జరిగిన కఠిన చర్యలు తప్పవని ఆయన తెలిపారు, వినియోగదారులకు పెట్రోల్ పంప్ పై ఏవైనా అనుమానం వస్తే సమాచారం ఇవ్వాలని ఆయన అన్నారు.

## వేములవాడ గీతా విద్యానికేతన్ స్కూల్లో ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు



**వేములవాడ ఆగస్టు 14 (మన వార్త ప్రతినిధి)**

వేములవాడ పట్టణంలోని గీత విద్యానికేతన్ స్కూల్స్‌లో ముందస్తు శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వేడుకలలో భాగంగా చిన్నారులు చిన్ని కృష్ణుడు, గోపికమ్మల వేషధారణలో పాల్గొని ఉట్టి కొట్టడం, నృత్యాలు చేస్తూ పండుగను సందడిగా జరిపారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మాట్లాడుతూ, "కృష్ణ జన్మాష్టమి పండుగను పిల్లలతో కలిసి జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉంది. పిల్లలు సాంప్రదాయ వేషధారణలో పాల్గొని పండుగను మరింత అందంగా మార్చారు. మన పండుగలను క్రమం తప్పకుండా జరుపుకుంటూ వాటి విశిష్టతను చిన్నారులకు తెలియజేయాలి" అని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## నిరుపేద వధువు వివాహానికి ఆర్థిక సాయం అందజేసిన బిఆర్ఎస్ నియోజకవర్గ ఇన్చార్జి తిరుపతిరెడ్డి




**నిజాంపేట ఆగష్టు 14 (మన వార్త ప్రతినిధి)**

నిజాంపేటమండల కేంద్రానికి చెందిన మామిడాల సరిత కుమార్తె తేజశ్రీ,వివాహానికి గురువారం బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ కంఠారెడ్డి తిరుపతిరెడ్డి, సహకారంతో వధువు వివాహానికి గ్రామ బిఆర్ఎస్ నాయకుల ద్వారా 10 వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు చల్మేటి నాగరాజు, మండల యూత్ అధ్యక్షులు మావురం రాజు, మాజీ సర్పంచ్ సంగు స్వామి, లచ్చపేట రాములు గౌడ్, బజార్ చిన్న తిరుమల గౌడ్, మావూరం వినయ్, నగేష్, రాజు,తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంలో పేదలకు నిజమైన లబ్ధి చేకూరుతుంది



**-ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశానికి హాజరైన ప్రణవ్...**

**వీణవంక,ఆగస్టు14( మన వార్త ప్రతినిధి):**

పదేళ్ల నిరీక్షణ తర్వాత సొంతింటి కల నెరవేరడంతో లబ్ధిదారుల కళ్ళల్లో ఆనందం వెల్లివిరుస్తుందని,కాంగ్రెస్ ప్రభుత్వంలో పేదలకు నిజమైన లబ్ధి చేకూరుతుందని దానికి నిదర్శనం ఇందిరమ్మ ఇళ్లు అని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ అన్నారు.గురువారం నాడు నియోజకవర్గంలోనే మొట్ట మొదటి సారిగా వీణవంక మండలం శ్రీరాములపేట గ్రామంలో పైలెట్ ప్రాజెక్ట్ గా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ళ లబ్ధిదారుడు దేవునూరి రాజేందర్ గృహప్రవేశ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా లబ్ధిదారులు ఒకింత ఉద్వేగానికి లోనయ్యారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే సొంతిల్లు నిర్మించుకోవడానికి కృషి చేసిందని,దీనికి సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,మంత్రులు,నియోజకవర్గ ఇంచార్జీ ప్రణవ్ కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం ప్రణవ్ మాట్లాడుతూ నియోజకవర్గంలోనే మొట్ట మొదటి గృహ ప్రవేశ కార్యక్రమానికి హాజరవ్వడం సంతోషంగా ఉందని,మంజూరు అయిన ఇళ్లు దాదాపు పూర్తి కావస్తున్నాయని,పదేళ్లలో ఒక్కటంటే ఒక్క ఇల్లు కూడా బిఆర్ఎస్ ప్రభుత్వం ఇయ్యలేదని,ప్రజా ప్రభుత్వం వచ్చిన వెంటనే ముగ్గు పోసి నేడు గృహ ప్రవేశ కార్యక్రమం జరుగుతుందని ఇది పనిచేసే ప్రజాప్రభుత్వమని అన్నారు.ఇందిరమ్మ ఇళ్ళతో పాటు రానున్న రోజుల్లో డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను కూడా మంజూరు చేస్తామని వాటి ఎంపిక ప్రక్రియ కొనసాగుతుందని నియోజకవర్గానికి ఇచ్చిన 3500 ఇళ్లతో పాటు,అదనంగా మరో వెయ్యి ఇళు కూడా గుంట భూమి లేని నిరుపేదలకు మంజూరు చేస్తామని అన్నారు.రేషన్ కార్డులు,సన్న బియ్యం,మహిళలకు ఉచిత రవాణా సౌకర్యం,రైతు భరోసా,బోనస్,రుణమాఫీ చేసి చూపించామని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆరోగ్య తెలంగాణ లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం కృషి



**వేములవాడ ఆగస్టు 14(మన వార్త ప్రతినిధి)**

ఆరోగ్య తెలంగాణ లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం ముందుకు పోతుందని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు..గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అర్హులైన 40 మంది లబ్ధదారులకు 12 లక్షల 93 వేల విలువ గల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ లబ్ధిదారులకు పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ దేశంలోనే తెలంగాణ రాష్ట్రం మెడికల్ హబ్‌గా మారిందన్నారు.. వైద్యారోగ్య రంగంలో తెలంగాణ రాష్ట్రం సాధిస్తున్న ప్రగతి, ఇతర రాష్ట్రాలకు స్ఫూర్తిదాయకంగా మారిందని రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి బాధ్యతలు చేపట్టగానే రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని రూ. 5 లక్షల నుంచి రూ. 10 లక్షలకు పెంచి ప్రజా ఆరోగ్య భద్రతపై ప్రభుత్వానికున్న చిత్తశుద్ధిని చాటుకున్నారని తెలిపారు.మన ప్రాంతంలో వివిధ ఆరోగ్య సమస్యలతో చికిత్స తీసుకున్న వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వార, ఎల్‌ఓసి ల ద్వారా ఇప్పటి వరకు 22 కొట్లు పై చిలుకు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. పేదలకు వైద్య పరంగా ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు..గత ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా 10 సంవత్సరాలలో 400 కోట్లు పంపిణీ చేస్తే ప్రజా ప్రభుత్వ ఏర్పడిన నాటినుండి నేటి వరకు 800 కోట్ల మేర లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగింది అన్నారు.

## వాణీనికేతన్ హైస్కూల్లో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



**ఇల్లంతకుంట ఆగస్టు 14 (మన వార్త ప్రతినిధి):**

ఇల్లంతకుంట మండల కేంద్రంలోని వాణీనికేతన్ హై స్కూల్లో ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి.పాఠశాల ఆవరణలో గురువారం జరిగిన కార్యక్రమంలో శ్రీకృష్ణుని చిత్రపటానికి పూలమాలు వేసి కార్యక్రమాలను ప్రారంభించారు.విద్యార్థులు గోపికలు,కృష్ణుల వేషధారణలతో ఆకట్టుకున్నారు.ఉట్టికొట్టే కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.విద్యార్థులకు సంస్కృతి,సాంప్రదాయాలపై అవగాహన కల్పించాలనే లక్ష్యంతో కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని వాటి సాధనకు పాటుపడాలన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ తూముకుంట శ్రీనివాస్ రెడ్డి,ప్రిన్సిపాల్ శ్రీనిధి,ఉపాధ్యాయులు శ్రీనివాన్,రాజు,సంతోష్, రమేష్,రాజు,తిరుపతి, సుమంగళి,శోభ,రేఖ,మహాలక్ష్మి,లావణ్య,సునంద,మౌనిక,కళ్యాణి,జలజ,స్వాతి,శాంత,పద్మ,రేణుక,సునీత,రేణుక, షమీమాలతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టిన కారు ఒకరు మృతి




**నార్సింగి ఆగష్టు 14(మన వార్త ప్రతినిధి)** ద్విచక్ర వాహనాన్ని కారు ఢీ కొట్టగా వ్యక్తి మృతి చెందిన ఘటన 44వ జాతీయ రహదారిపై నార్సింగ్ మండల పరిధిలోని వల్లూరు వద్ద చోటు చేసుకుంది. ఎస్ఐ బీమరి సృజన, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం వల్లూరు గ్రామానికి చెందిన ఆనందాస్ శేఖర్ (35) తన పొలానికి గురువారం సాయంత్రం ద్విచక్ర వాహనం పై బయలుదేరాడు. రామాయంపేట వైపు వెళుతున్న కారు శేఖర్ ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టగా రోడ్డు పై పడి తలకు తీవ్ర గాయాలు అయ్యాయి. విషయం తెలుసుకున్న ఎస్ఐ సృజన తన సిబ్బంది తో సంఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రుని 108 వాహనంలో బంధువుల సూచన మేరకు చికిత్స కోసం నార్సింగి లోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రికి చేరుకున్న శేఖర్ ను డాక్టర్లు పరీక్షించి మరణించినట్లుగా నిర్ధారించారు. దీంతో మృత దేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం రామాయంపేట కమ్యూనిటీ ఆసుపత్రి కి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ బీమరిహాృసృజన తెలిపారు.

# గ్రామ సమస్యలపై ప్రణవ్‌కు వినతి



**వీణవంక ఆగస్టు 14( మన వార్త ప్రతినిధి):** వీణవంక మండల పరిధిలోని లస్మక్కపల్లి గ్రామంలో నెలకొన్న సమస్యలపై ఆ గ్రామ కాంగ్రెస్ కార్యకర్త మద్దుల ప్రశాంత్ పటేల్ ఆధ్వర్యంలో కార్యకర్తలు నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి వొడితల ప్రణవ్ ను కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు వినతి పత్రం సమర్పించారు. సమస్యలను పరిష్కరించాలని కోరారు. గ్రామంలో పలు చోట్ల సీసీ రోడ్ల నిర్మాణాలతో పాటు సెంట్రల్ లైటింగ్, బోరు వంటి మౌలిక సదుపాయాలను కల్పించాలని విన్నవించారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలోనే ప్రజా సమస్యలకు పరిష్కారం దోరుకుతుందని, త్వరలో గ్రామ అన్ని సమస్యలు పరిష్కారమవుతాయని యువనాయకుడు మద్దుల ప్రశాంత్ పటేల్ ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రణవ్ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎగరనుందని, గ్రామాలు అభివృద్ధి దిశగా ముందుకెళ్తాయని ప్రశాంత్ పేర్కొన్నారు.

## ఐమాక్స్ లైట్స్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎన్ సీ సంతోష్



**గజ్వేల్ ఆగస్టు 14 మన వార్త ప్రతినిధి**

సిద్దిపేట జిల్లా ప్రజ్ఞాపూర్ లోని శ్రీ ముత్యాలమ్మ నల్ల పోచమ్మ ఆలయం ముందు ఏర్పాటుచేసిన స్ట్రీట్ ఐమాక్స్ లైట్ గురువారం ప్రారంభించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్ సీ సంతోష్ మాట్లాడుతూ అమ్మ దయ ఉంటే అంతా మంచి జరుగుతుందని గ్రామదేవతల అనుగ్రహం అందరి పై ఉండాలని, ప్రతి ఒక్కరు దైవభక్తి కలిగి ఉండాలని, ఎమ్మెల్సీ యాదవ రెడ్డి ప్రత్యేక చొరవతో ఎమ్మెల్సీ నిధుల ద్వారా స్ట్రీట్ లైట్ ఏర్పాటు చేయడం జరిగిందని స్ట్రీట్ లైట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందని అన్నారు ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ ఫర్ యు అసోసియేషన్ అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి, మనం ఫౌండేషన్ మాజీ చైర్మన్ ఉత్తునూరి సంపత్ గుప్తా, బి బిక్షపతి,జి నర్సింలు, చంద్రయ్య,యాదయ్య,నర్సింగరావు, సాయి రాములు, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న వంగపల్లి అంజయ్య స్వామి



**గజ్వేల్ ఆగస్టు 14 మన వార్త ప్రతినిధి**

జనగామ పట్టణ కేంద్రంలో ఆర్యవైశ్య సీనియర్ నాయకులు అయిత శ్రీధర్ సంధ్య దంపతుల నూతన గృహ ప్రవేశ కార్యక్రమం అట్టహాసంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆధ్యాత్మిక ధార్మిక పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి అయిత సంధ్య శ్రీధర్ దంపతులను ఆశీర్వదించి,అభినందనలు తెలిపారు వారితో పాటు సిద్దిపేట మున్సిపల్ మాజీ చైర్మన్ గట్టు అపర్ణ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



**గజ్వేల్ ఆగస్టు 14 మన వార్త ప్రతినిధి**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం ధర్మ రెడ్డి పల్లి గ్రామానికి చెందిన శ్రీరామ్ పూజిత తండ్రి బాల్ లింగం కు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును గురువారం రోజ ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ వంటేరు యాదవ రెడ్డి, మాజీ ఎఫ్డిసి వంటేరు ప్రతాపరెడ్డి, అందజేశారు ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి పంగ మల్లేశం, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ కృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి,గజ్వేల్ టౌన్ బి ఆర్ ఎస్ పార్టీ ప్రెసిడెంట్ నవాజ్, మాజీ కౌన్సిలర్ గంగిశెట్టి చందన రవీందర్, కళ్యాణ్ కార్ నర్సింగరావు, జాలిగామ నాతని అశోక్ రావు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వాములకు భిక్ష..



**జమ్మికుంట, ఆగస్టు 14( మన వార్త ప్రతినిధి):**

**-జమ్మికుంట పట్టణంలో దేశిని కోటి ఆధ్వర్యంలో..**

పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవస్థానంలో అయ్యప్ప స్వామి మాల దారణ వేసుకున్న స్వాములకు దేశిని కోటి ఆధ్వర్యంలో భిక్ష పెట్టారు. ఆగస్టు 15న తారీకు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వోడితల ప్రణవ్ బాబు జన్మదిన సందర్భంగా అయ్యప్ప స్వాములకు బిక్ష పెట్టారు. ఈసందర్భంగా దేశిని కోటి మాట్లాడుతూ వోడితల ప్రణవ్ బాబు ఎమ్మెల్యేగా ఓడిపోయినా నిరంతరం హుజురాబాద్ నియోజకవర్గం లో ప్రజా సమస్యలు పట్టించుకుంటూ కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలను నిరుపేద కుటుంబాలకు చేరేలా కృషి చేస్తూ నిరంతరం ప్రజల కోసం అందుబాటులో ఉంటూ పనిచేస్తున్నాడని అన్నారు. ఇంచార్జ్ మినిస్టర్ కోటాలో నిధులు కూడా తీసుకొచ్చి హుజురాబాద్ నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులు చేస్తున్నారని అన్నారు. ఆయన ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో చల్లగా ఉండాలని రానున్న రోజుల్లో తను ఉన్నతమైన పదవులు రావాలని ఆ భగవంతుని అయ్యప్ప స్వామిని వేడుకున్నానని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎస్సీ సెల్ రాష్ట్ర కోకన్వీనర్ దొంత రమేష్ ,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకరి రమేష్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సదానందం మాజీ కౌన్సిలర్ బొంగోని వీరన్న పొన్నగంటి సారంగం,దేవస్థాన డైరెక్టర్ మర్రి రామిరెడ్డి కు దాడి తిరుపతి,యూత్ కాంగ్రెస్ నాయకుడు పర్లపెల్లి నాగరాజ్ ,పంజాల అజయ్, దేవునూరి వినయ్, ఆరెల్లి సంపత్,మైస మహేందర్ వినయ్ శివ కృష్ణ సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# ఆలయంలో హైమాక్స్ లైట్స్ ప్రారంభం



**-ఎమ్మెల్సీ డాక్టర్ వంటేరు యాదవరెడ్డి..**

**-అటవీ అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి ..**

**గజ్వేల్ ఆగస్టు 14 మన వార్త ప్రతినిధి**

ప్రజ్ఞాపూర్ లో గల శ్రీ ముత్యాలమ్మ,శ్రీ నల్ల పోచమ్మ దేవాలయం వద్ద ఎమ్మెల్సీ నిధుల నుండి డాక్టర్ వంటేరు యాదవరెడ్డి ఆలయానికి హైమాక్స్ లైట్స్ ను రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి తో కలిసి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ ముత్యాలమ్మ,నల్ల పోచమ్మ అమ్మవారి ఆశీస్సులు ఉంటే అంతా మంచిదే జరుగుతుందని,ఆ తల్లుల కరుణ కటాక్షాలు గ్రామంలోని ప్రజలందరి పైన ఉండాలని,ప్రజలందరూ ఆయురారోగ్యాలతో,సుఖ సంతోషాలతో ఉండాలని వారు కోరారు. ఆలయానికి లైట్స్ వేసినందుకు ఆలయ కమిటీ సభ్యులు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వారితో పాటు గజ్వేల్ యువ నాయకులు ఎన్సీ సంతోష్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు సాయి రాములు,గుండ్ర నర్సయ్య,డాకాని భిక్షపతి,చంద్రయ్య,యాదయ్య,లక్ష్మి నర్సయ్య,సాయిలు,దుర్గయ్య,చెక్పోస్ట్ నర్సయ్య,ప్రభు,నరేష్,శివ,అభి,తదితరులు పాల్గొన్నారు.

# మువ్వన్నెల జెండా రంగుల్లో ప్రకృతి అందాలు



**-అనంతగిరి విద్యార్థిని సృజనకు ప్రశంసలు...**

**ఇల్లంతకుంట,ఆగస్టు 14 (మన వార్తా ప్రతినిధి):**

ఇల్లంతకుంట మండలంలోని అనంతగిరి గ్రామంలో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన చిత్రలేఖన పోటీలో 10వ తరగతి విద్యార్థిని వి.శ్రీవిద్య తన ప్రతిభను వినూత్నంగా ప్రదర్శించారు. శ్రీవిద్య సృష్టించిన చిత్రంలో సూర్యోదయపు ప్రకాశవంతమైన నారింజ రంగు,స్వచ్ఛమైన నీలి ఆకాశం,పచ్చని పంట పొలాలు అందంగా సమన్వయమై, దేశ జాతీయ పతాక రంగులను ప్రకృతి అందంతో కలిపి అద్భుతంగా చిత్రించారు. చిత్రాన్ని చూసిన ఉపాధ్యాయులు,సహపాఠులు,తల్లిదండ్రులు ఆమె సృజనాత్మకత మరియు దేశభక్తిని ప్రశంసించారు. ఉపాధ్యాయులు దీన్ని "స్వాతంత్ర్య స్ఫూర్తిని కళారూపంలో ప్రతిబింబించే అందమైన సృష్టి" అని వ్యాఖ్యానించారు. ప్రధానోపాధ్యాయులు మొహమ్మద్ గౌస్,ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామలింగారెడ్డి,గైడ్ టీచర్ మొహమ్మద్ ఫరీదుద్దీన్ మరియు ఇతర ఉపాధ్యాయులు కూడా ఆమె కళను సత్కరించారు. వారి ప్రకారం,ఈ సృజనాత్మక కృషి పాఠశాల గౌరవాన్ని మరింత పెంచింది.

## రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన మడూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు



**చిన్న శంకరంపేట ఆగష్టు 14 (మన వార్త ప్రతినిధి)**

ఈనెల 18వ తేదీ నుండి 19వ తేదీ వరకు హైదరాబాదులోని సరూర్ నగర్ స్టేడియంలో నిర్వహించే రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు చిన్న శంకరంపేట మండలంలోని మడూర్ జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులు అక్షిత, లిఖిత, రేవేష్, సుమంత్, హేమజ, లు ఎంపికయ్యారని ప్రధానోపాధ్యాయులు రవీందర్ రెడ్డి గురువారం తెలిపారు, రాష్ట్రస్థాయి అండర్ 15 పోటీలలో పాల్గొంటారని తెలిపారు జిల్లా విద్యాధికారి రాధా కిషన్ ఆదేశాల మేరకు జిల్లా పాఠశాల క్రీడా సమాఖ్య నిర్వాహక కార్యదర్శి నాగరాజు గురువారం మెదక్ జిల్లా కేంద్రంలో జిల్లా స్థాయి వాలీబాల్ క్రీడలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఎంపిక చేశారు, రాష్ట్ర స్థాయి క్రీడల్లో ఎంపికైన విద్యార్థులు అంతర్జాతీయ స్థాయి చైనా దేశంలో నిర్వహించే పోటీలలో పాల్గొంటారన్నారు, రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులను ప్రధానోపాధ్యాయుడు రవీందర్ రెడ్డి తో పాటు వ్యాయామ ఉపాధ్యాయులు అల్లి నరేష్ పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.

# దైవదర్శనాలకు మాజీ ఎంపీటీసీ కూసన వీరభద్రం



**-జన్మదినం వివాహ వార్షికోత్సవం సందర్భంగా దైవదర్శనాలకు మాజీ ఎంపీటీసీ కూసన వీరభద్రం..**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 14 (మనవార్త ప్రతినిధి)**

చుంచుపల్లి:మండల పరిధిలోని బాబు క్యాంప్‌కు చెందిన మాజీ ఎంపీటీసీ, టీబీజీకేఎస్ సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ కూసన వీరభద్రం తన జన్మదినం సందర్భంగా, కుమారుని తొమ్మిదవ వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని కుటుంబ సమేతంగా తిరుపతి, తిరుత్తని, అరుణాచలంకు వెళ్లి దైవదర్శనాలు చేశారు. దేవాలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రాంత ప్రజల సుఖసంతోషాలు, అష్టైశ్వర్యాలు కలగాలని, పాడిపంటలు పుష్కలంగా పండాలని, అందరూ ఆరోగ్యంగా ఉండాలని భగవంతుని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో ఆయన కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఎగువ మానేరు ప్రాజెక్ట్ ను పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ



**గంభీరావుపేట. ఆగస్టు 14 మనవార్త ప్రతినిధి**

ప్రస్తుతం నీటి నిలువ, ఇన్ ఫ్లో తదితర అంశాలపై ఆరా భారీ వర్ష సూచన నేపథ్యంలో గంభీరావుపేట మండలంలోని నర్మాల వద్ద ఉన్న ఎగువ మానేరు ప్రాజెక్టును కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ మహేష్ బి గితేతో కలిసి గురువారం సాయంత్రం పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టులో నీటి నిలువ ఎంత ఉంది? ఇన్ ఫ్లో ఎంత ఉంది? ప్రాజెక్టు పూర్తి సామర్థ్యం ఎంత ఉందో? అని నీటిపారుదల శాఖ అధికారుల నుంచి ఆరా తీశారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి మట్టం రెండు టీఎంసీలని ప్రస్తుతం 1.3 టీఎంసి నీళ్లు ఉన్నాయని ఎగువ నుంచి 400 క్యూసెక్కుల నీరు ఇన్ ఫ్లోగా వస్తుందని అధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. వరద ఇలాగే కొనసాగితే పది రోజుల్లో ప్రాజెక్టు పూర్తి స్థాయిలో నిండుతుందని వారు తెలిపారు. ప్రాజెక్టు పరిధిలో మొత్తం 13 వేల ఎకరాలకు పైగా సాగునీరు అందిస్తుందని, ఎడమ కాలువ కింద 700 ఎకరాలు, కుడికాలువ కింద 12 వేలకు పైన ఎకరాలు సాగు అవుతుందని వెల్లడించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డ్యామ్ గేట్లను పరిశీలించి వాటి నిర్వహణను దగ్గరుండి పర్యవేక్షించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడారు. భారీ వర్షాల నేపథ్యంలో నీటిపారుదల శాఖ అధికారులు రెవెన్యూ, పోలీస్ శాఖ అధికారుల సమయంతో అప్రమత్తంగా ఉండాలని, ఎప్పటికప్పుడు నీటిమట్టం అంచనా వేస్తూ జాగ్రత్తగా ఉండాలని ఆదేశించారు. డ్యామ్ పూర్తిస్థాయిలో నిండితే ఎక్కువైన నీటిని కాలువల ద్వారా విడుదల చేయాలని సూచించారు. ఇక్కడ జిల్లా నీటి పారుదల శాఖ అధికారి కిశోర్ కుమార్, ఈఈ ప్రశాంత్ కుమార్, నర్సింగ్, రెవెన్యూ, పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు. జిల్లా పౌర సంబంధాల అధికారి రాజన్న సిరిసిల్ల చేహొజారీ చేయనైనది.

## నూతన వధూవరులను ఆశీర్వాదించిన కేడీసీసీ బ్యాంక్ వైస్ చైర్మన్



**జమ్మికుంట, ఆగస్టు 14( మన వార్త ప్రతినిధి):**
ఇల్లందకుంట మండలం చిన్నకోమటిపల్లి గ్రామానికి చెందిన చిట్ల మమత శ్రీనివాస్ కుమార్తె అఖిల కార్తీక్ వివాహం జమ్మికుంట పట్టణంలోని స్వాతి గార్డెన్స్ జరగగా వివాహానికి హాజరై నూతన వధూవరులను కేడిసిసి బ్యాంక్ వైస్ చైర్మన్ పింగిలి రమేష్ ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంక్ వైస్ చైర్మన్ పింగిళి రమేష్, మాజీ వైస్ ఎంపీపీ చుక్కా రంజిత్, మాజీ సర్పంచ్ రాజ్ కుమార్, హుజురాబాద్ నియోజకవర్గ బిఆర్ఎస్ యూత్ ఇంచార్జ్ జెకె,అఖిల్ ,చందు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## బాబానగర్ లో డ్రైనేజీ పైప్ లైన్లను మార్చాలి



**తెలంగాణస్టేట్ బ్యూరో, భాస్కర్ చారి, ఆగస్టు 14, మనవార్త.**
మల్లాపూర్ డివిజన్ బాబా నగర్ లోని గత 25 సంవత్సరాల క్రితం వేసిన డ్రైనేజ్ పైపుల వల్ల మురికి నీరు రోడ్డుపై పొంగి ప్రవహిస్తున్నాయని పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని కంటెస్టెడ్ కార్పొరేటర్ అభ్యర్థి కలగా సర్వేష్, బాబానగర్ కాలనీవాసులు హెచ్ఎండబ్ల్యూ ఎస్ అధికారులను కలిసి వినతిపత్రం ఇచ్చారు. నిత్యం రోడ్డుపై మురుకునీరు ప్రవహిస్తుందని దానివల్ల రోడ్డు మొత్తం గుంతల మయంగా తయారైందని అటు నుంచి వెళ్లేవారికి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. చుట్టుపక్కల ఇళ్లల్లో దుర్వాసన, దోమలు, ఈగలు వృద్ధి చెందడంతో అనారోగ్య బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇండ్ల మధ్యలో ఉన్న చిన్న గల్లీలో పైప్లైన్ సరిగ్గా వేయకపోవడం వల్ల రోడ్డుపై మురికి నీరు వస్తున్నాయని పలుమార్లు అధికారులకు, నాయకులకు దృష్టికి తీసుకువెళ్లిన నిమ్మకు నీరెత్తినట్టు వహరిస్తున్నారని వారు మండిపడ్డారు. అధికారులు వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించాలని లేనిచో రోడ్డుపై బైఠాయించి పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని వారు అధికారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు కలగా సర్వేష్, నర్సింగ్, లింగమ్మ, వెంకటేష్, సాయిలు, అండాలు, వసంత, స్వామి పాల్గొన్నారు.

## ఉప్పొగిన వెంకటాపూర ఈసీ వాగు



**మొయినాబాద్ ఆగష్టు 14:(మన వార్త ప్రతినిధి )**
రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా వెంకటాపూర్ ఈసీ వాగు ఉప్పొంగింది,దీనితో వరుతున్న గంగమ్మను చూడడానికి చుట్టుప్రక్కల వివిధ గ్రామాల ప్రజలు వచ్చారు చాలా రోజుల తర్వాత ఇలా ఈసీ వాగు ఉప్పొగడం చూసి ప్రజలు ఆనందంహొవ్యక్తంహొచేశారు.

## చప్పట్లు కొట్టడం వల్ల ఎన్ని ప్రయోజనాలో..



ఉదయాన్నే పార్కులో ఒక మూలన వృత్తాకారంలో కూర్చున్న పెద్దలను మీరు తప్పక చూసి ఉంటారు. వారు గట్టిగా చప్పట్లు కొట్టడం చూసి, మీ మనస్సులో ఈ ప్రశ్న తలెత్తుతుంది. ఈ వ్యక్తులు ఎందుకు ఇలా చేస్తారు? చదవడానికి ఎంత వింతగా అనిపించినా.. చప్పట్లు కొట్టడం వల్ల శరీరంలో మార్పులు చోటుచేసుకుంటాయి. ఇది ఒక రకమైన చికిత్సగా పరిగణిస్తున్నారు. రోజూ చప్పట్లు కొట్టడం వల్ల కలిగే ప్రయోజనాలను ఇప్పుడు తెలుసుకుందాం. మానసిక స్థితిని మెరుగుపరచడానికి చప్పట్లు కొట్టడం కూడా మంచిది. ఇది శరీరం మరియు మనస్సు రెండింటినీ బలపరుస్తుంది. చప్పట్లు కొట్టడం వల్ల కండరాలలో రక్త ప్రసరణను పెంచుతుంది. ఇది ముఖ్యంగా మెడ మరియు వెనుకకు ఉపశమనాన్ని అందిస్తుంది. ఇది మాత్రమే కాదు, రక్తపోటు, ఊబకాయం లేదా దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వ్యక్తులు కూడా దీని నుంచి చాలా ప్రయోజనాలను పొందుతారు. రోజుకు 300-400 సార్లు చప్పట్లు కొట్టడం వల్ల సిరల్లో రక్త ప్రసరణ మెరుగుపడుతుంది. ఇది ఆర్థరైటిస్ ప్రమాదాన్ని కూడా తగ్గిస్తుంది. కీళ్ల నొప్పుల నుంచి కూడా ఉపశమనం కలిగిస్తుందని ఓ అధ్యయనం తెలిపింది. చప్పట్లు కొట్టడం వల్ల గుండె సంబంధిత వ్యాధుల ప్రభావం తగ్గుతుంది. ఇది రక్తపోటును నిర్వహించడంలో సహాయపడుతుంది. కాలేయం మరియు ఊపిరితిత్తులకు సంబంధించిన సమస్యలను దూరం చేస్తుంది. కానీ చెప్పట్లు కొట్టడానికి కూడా ఓ పద్ధతి ఉంటుంది. దీన్ని క్లాప్పింగ్ థెరపీ అంటారు. నడుము నిటారుగా ఉంచి, మీ శరీరాన్ని పైకి లాగి చప్పట్లు కొట్టాలి. ఈ సమయంలో, మీరు మీ సౌలభ్యం ప్రకారం మధ్యలో కొన్ని విరామాలు కూడా తీసుకోవచ్చు. అలాగే.. చప్పట్లు కొట్టే ముందు, మీరు మీ అరచేతులపై కొంచెం నూనెను పూయవచ్చు., ఇది మనస్సును రిలాక్స్ చేయడంలో చాలా సహాయపడుతుంది.

## మూతబడ్డ పాఠశాల బీసీ వసతి గృహాన్ని కళాశాల వసతి గృహంగా మార్చాలి




**-బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్...**
**కరినంగర్,ఆగస్టు 14( మన వార్త ప్రతినిధి):**
విద్యార్థులు లేక మూతబడ్డ పాఠశాల స్థాయి బీసీ వసతి గృహాన్ని కళాశాల స్థాయి వసతి గృహంగా మార్చాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ అధికారులను కోరారు.కరీంనగర్ లోని మంకమ్మ తోటలోని పాఠశాల స్థాయి బీసీ బాలికల వసతి గృహాన్ని విద్యార్థులు లేరని మూసి వేశారని తెలిపారు. బీసీ సంక్షేమ అధికారులు విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉందని ఆ విద్యార్థులను వేరే వసతి గృహానికి తరలించారు. ఈ వసతి గృహానికి పూర్తిస్థాయి సంరక్షణ అధికారి ఉండగా ఆ అధికారిని ఇతర జిల్లాలకు డిప్యుటేషన్ మిద పంపారు. అదనపు బాధ్యతలను వేరే అధికారికి అప్పగించారు. అలాంటి క్రమంలో విద్యార్థుల సంఖ్య తగ్గుముఖం పట్టింది అధికారులుఉన్న సంరక్షణ అధికారిని ఇతర ప్రాంతాలకు డిప్యుటేషన్ పంపడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. దీనివల్ల ఇతర అధికారులు అదనపు బాధ్యతల వల్ల పూర్తిస్థాయి సమయాన్ని కేటాయించలేకపోయారు. మూసివేసిన వసతి గృహాన్ని బీసీ బాలికల కళాశాల వసతి గృహంగా మార్చాలని అధికారులను కోరారు. కరీంనగర్ లో నాలుగు కళాశాల బీసీ బాలికల వసతి గృహాలు ఉండగా అందులో 200 పైగా విద్యార్థులను చేర్చుకుంటున్నారు. అయినా కూడా ఇంకా చాలామందికి విద్యార్థులకు వసతి దొరకడం లేదు విద్యార్థుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని మంకమ్మ తోటలో మూసివేసిన బిసి బాలికల పాఠశాల వసతి గృహాన్ని వెంటనే కళాశాల బీసీ బాలికల వసతి గృహంగా మార్చాలని బీసీ సంఘాల పక్షాన కోరారు.

## వర్షాకాలంలో స్ట్రీట్ ఫుడ్స్ తింటున్నారా?



వర్షాకాలంలో స్ట్రీట్ ఫుడ్స్ తినడం మంచిది కాదు. ఎందుకంటే ఈ సీజన్‌లో వ్యాధులు ప్రబలే ప్రమాదం ఎక్కువగా ఉంది. గాలిలో తేమ పెరగడం వల్ల బ్యాక్టీరియా వేగంగా వృద్ధి చెందుతుంది. దీన్నిబట్టి బహిరంగంగా విక్రయించే వీధి ఆహార పదార్థాల పరిశుభ్రతపై ప్రశ్నలు తలెత్తడం సహజం. వీటిని తినడం వల్ల కడుపునొప్పి, విరేచనాలు, ఫుడ్ పాయిజనింగ్ వంటి సమస్యలు వస్తాయి. కాబట్టి, ఈ సీజన్‌లో బయట భోజనం చేయకూడదని వైద్యులు సూచిస్తున్నారు. వాటితో పాటు మరికొన్ని ఆహార పదార్థాలు కూడా తినొద్దు. ముఖ్యంగా వర్షాకాలంలో నీరు కూడా కలుషితమవుతుంది. ఆ నీటిని ఈ ఫుడ్స్ తయారీలో వాడవచ్చు. ఇలా తయారుచేసిన ఆహారాలు తింటే డైజెస్టివ్ ఇన్ఫెక్షన్లు, ఫుడ్ పాయిజనింగ్ వంటి ప్రమాదాలు పెరుగుతాయి. ఈ సీజన్‌లో పచ్చి కూరగాయలపై బ్యాక్టీరియా ఉండే అవకాశం ఎక్కువ. వర్షాకాలంలో వాతావరణం బ్యాక్టీరియా, శిలీంద్రాల పెరుగుదలకు అనుకూలంగా ఉంటుంది. వర్షాకాలంలో చేపలు, రొయ్యలు, పీతలు వంటి సీ ఫుడ్, రెడ్ మీట్ కలుషితం కావడానికి అవకాశం ఎక్కువగా ఉంటుంది. ఈ సమయంలో ఇవి తాజాగా దొరకడం కష్టం. సరిగ్గా నిల్వ చేయని, పచ్చిగా తినే మాంసం, సీ ఫుడ్ వల్ల అనారోగ్యాలు వచ్చే ప్రమాదం పెరుగుతుంది. కాబట్టి కొన్ని నెలల పాటు వీటిని తినకూడదు. వర్షాకాలంలో పండ్లు కోసిన వెంటనే తినాలి. కట్ చేసి, తోలు తీసివేసిన చాలాసేపటి వరకు వీటిని పక్కన పెడితే అనారోగ్యాల ఆకుకూరలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. అయితే, వర్షాకాలంలో వాటిని తినడం తగ్గించాలి. ఎందుకంటే ఈ సీజన్‌లో ఆకుకూరలు పండించే ప్రదేశాలు అపరిశుభ్రంగా మారుతాయి. చిత్తడి నేలల్లో పండిచేవి, రవాణా సమయంలో సరైన శ్రద్ధ తీసుకోని, బురద అంటుకునే ఆకుకూరలు తినకూడదు. వీటితో బ్యాక్టీరియా వల్ల వ్యాధులు రావచ్చు. వర్షాకాలపు తేమ వాతావరణంలో పాలు, పెరుగు, పనీర్ వంటి పాల ఉత్పత్తులలో బ్యాక్టీరియా ఎక్కువగా పెరుగుతుంది. మామూలుగా వర్షాకాలంలో పాల ఉత్పత్తులు చాలా త్వరగా చెడిపోతాయి. అందుకే వీటిని తినడం తగ్గించాలి.

## ఉప్పు అధికంగా తినడం వల్ల చాలా ప్రమాదం




వంటకాల రుచిని పెంచడంలో ఉప్పు ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. ఉప్పుల లేనిది ఏ కూరా తినలేం. రుచిని పెంచుతుంది కదా అని అధికంగా ఉప్పును తింటే ఆరోగ్యానికి చాలా ప్రమాదమని వైద్యులు చెబుతున్నారు. దాని పరిమానం మితంగా ఉంటే మంచిదని నిపుణులు సూచిస్తున్నారు. ఏ పదార్థంలోనైనా ఉప్పు, పంచదార రుచిని పెంచే లవణాలు. అలాంటి అత్యంత ప్రధాన పదార్థాలను పరిమితికి మించి ఉపయోగిస్తే ముప్పు తప్పదంటోంది ప్రపంచ ఆరోగ్య సంస్థ. మరీ ముఖ్యంగా ఉప్పును అతిగా తీసుకోవడం వల్ల మానవ ఆరోగ్యంపై ఊహించని స్థాయిలో నష్టం వాటిల్లుతున్నదని పేర్కొంది. ఆహారంలో, లేదా మరే ఇతర తినే పదార్థాల్లో అయినా ప్రతీ రోజు కేవలం 5 గ్రాములు మించి ఉప్పును తీసుకుంటే అది ఆరోగ్యంపై ఊహించని స్థాయిలో నష్టం కలిగిస్తుందని డబ్లూహెచ్ఓ ఆందోళన వ్యక్తం చేసింది. ఉప్పు ప్రాణానికి ముప్పుని ..డబ్లూహెచ్ వో అధ్యయనంలో తేలింది. అతిగా ఉప్పు తీసుకోవడం వల్ల ఏటా 18.9 లక్షల మంది మృతి చెందుతున్నారనే భయాందోళన కలిగించే విషయాన్ని వెల్లడించింది. సాల్ట్ ను అధికంగా తీసుకోవడం వల్ల రక్తపోటు, గుండె సమస్యలు, గ్యాస్ట్రిక్ క్యాన్సర్, స్థూలకాయం, కిడ్నీ వ్యాధులు బారినపడే అవకాశాన్ని పెంచుతుందని తెలిపింది. శరీరంలో 'సోడియం' కీలకమే అయినా, రోజుకు 2000 మిల్లీగ్రాములు మించి తీసుకోకూడదు. మోతాదుకు మించిన ఉప్పు శరీరంలోకి వెళ్లడం వల్ల గుండె, కిడ్నీ, మెదడుపై ప్రభావం చూపుతోందన్న డబ్ల్యూహెచ్‌వో హెచ్చరిస్తోంది. శరీరంలో కీలక అవయవాలు దెబ్బతిని ప్రమాదం ఉందని చెబుతోంది. దీంతో పాటు అధిక రక్తపోటు సమస్య పెరిగి ప్రాణాలు పోయే ప్రమాదం ఉంది. ఉప్పుకు బదులు నిమ్మరసం, వెనిగర్, వోమ, నానబెట్టిన సబ్జ గింజలు మొదలైనవి ఆహారంలో వాడొచ్చునని డబ్ల్యూహెచ్‌వో సూచిస్తున్నది. ప్రాసెస్ చేసిన ఆహారం మానేయాలని.. వెల్లడించింది.

# రాష్ట్రంలో పెరుగుతున్న సీజనల్ వ్యాధులు

మొదటి పేజీ తరువాత...

ఈ నేపథ్యంలో ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు తీసుకోవాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని వైద్య జలుబు, దగ్గు, గొంతునొప్పి, వాంతులు, డయోరియాతో ఆసుపత్రులకు ఎక్కువ మంది రోగులు వస్తున్నారు. 40శాతం మంది సీజనల్ వ్యాధులతో బాధపడుతున్నారు. తీవ్రమైన వైరల్ జ్వరం, ఒళ్ల నొప్పులు, కీళ్ల నొప్పులు వంటి లక్షణాలతో అనేక మంది ఇబ్బందులు పడుతున్నారు. డెంగీ, చికున్‌గన్యా వ్యాధులు పెరుగుతున్నాయి. ఈ లక్షణాలు కనిపిస్తే అప్రమత్తం కావాలి. తేమ వాతావరణంతో పాటు తడి దుస్తులు ధరించడం వల్ల ఫంగల్ ఇన్‌ఫెక్షన్లు, దురద, దద్దుర్లు వంటి చర్మ సమస్యలు పెరుగుతున్నాయి. జర్వ వచ్చినవారిలో ప్లేట్‌లెట్లు తగ్గి, ప్రమాదకర పరిస్థితులు నెలకొంటున్నాయి. దీర్ఘకాలిక వ్యాధిగ్రస్థులు, రోగనిరోధకశక్తి తక్కువగా ఉన్నవారు, వృద్ధులు, పిల్లలు ఆయా సమస్యలతో ఎక్కువగా ఆసుపత్రులను సంప్రదిస్తున్నారు. మరోవైపు డెంగీ కేసులు కూడా పెరుగుతున్నాయి. దోమల రాకుండా నీళ్ల ఉండకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి. నీళ్ల ఆగకుండా చూసుకోవాలి.వర్షాకాలం ప్రారంభమైందంటే చాలా సీజనల్ వ్యాధులు వ్యాపి పెరుగుతుంది. వరద నీరు కారణంగా అపరిశుభ్రత, ఎక్కడంటే అక్కడ నీరు ఆగడం దీంతో దోమలు పెరుగుతుంటాయి. ఈ కారణంగా డెంగీ, మలేరియా కేసులు పెచ్చరిల్లుతాయి. ముఖ్యంగా ఈ కాలంలో చిన్న పిల్లలు, వృద్ధులు చాలా జాగ్రత్తగా ఉండాలని వైద్యులు చెబుతున్నారు. స్కూల్ , కాలేజీ పిల్లలు వర్షాల్లో తడుస్తుంటారు దీనివల్ల వారికి జ్వరాలు, జలుబు వంటివి మొదలైతాయి. అవి కాస్త ముదిరి వ్యాధికి దారి తీస్తాయి. వర్షంలో తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని చెబుతున్నారు. జ్వరం, జలుబు, దగ్గు ఉంటే సొంత వైద్యం చేసుకోకుండా ఆసుపత్రికి వెళ్లాలని సూచించారు. అలాగే ఈ కాలంలో మంచి నీటిని గోరు వెచ్చగా చేసి తాగాలని సూచించారు. కూరగాయలను ఒకటికి రెండుసార్లు కడిగి వాడాలని తెలిపారు.

# ప్రత్యేక గీతంతో విశ్వంభర పూర్తి






అగ్ర కథానాయకుడు చిరంజీవి నటిస్తున్న సోషియో ఫాంటసీ చిత్రం 'విశ్వంభర' చిత్రీకరణ పూర్తి చేసుకుంది. చిరంజీవి, బాలీవుడ్ నాయిక మౌనిరాయ్‌లపై తెరకెక్కించిన ప్రత్యేకగీతంతో షూటింగ్ కంప్లీట్ చేశామని మేకర్స్ తెలిపారు. వశిష్ట దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని యూవీ క్రియేషన్స్ పతాకంపై విక్రమ్, వంశీ, ప్రమోద్ నిర్మిస్తున్నారు. ఈ స్పెషల్‌సాంగ్‌కు భీమ్స్ సిసిరోలియో స్వరాల్ని సమకూర్చగా కాసర్ల శ్యామ్ రచించారు. గణేష్ ఆచార్య నృత్యరీతుల్ని అందించిన ఈ పాటను వందమంది డ్యాన్సర్లతో గ్రాండ్‌గా తెరకెక్కించామని, చిరంజీవి తన సిగ్నేచర్ స్టెప్స్‌తో అదరగొట్టారని చిత్రబృందం పేర్కొంది. బ్రహ్మదేవుడు ఉండే సత్యలోకం నేపథ్య కథాంశంతో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నట్లు ఇటీవల ఓ ఇంటర్వ్యూలో దర్శకుడు వశిష్ట పేర్కొన్న విషయం తెలిసిందే. త్రిష, ఆషికా రంగనాథ్ కథానాయికలుగా నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: ఎం.ఎం.కీరవాణి, భీమ్స్ సిసిరోలియో, రచన-దర్శకత్వం: వశిష్ట.

# యుద్ధంలో ఆయుధాన్ని నేను..!





హృతిక్‌రోషన్, ఎన్టీఆర్ నటిస్తున్న స్పై యాక్షన్ థ్రిల్లర్ 'వార్-2' ప్రమోషన్స్ ఊపందుకున్నాయి. ఎన్టీఆర్ హిందీలో నేరుగా నటించిన తొలిచిత్రమిదే కావడంతో ఆయన అభిమానులు కూడా ఈ సినిమా కోసం ఆతృతగా ఎదురుచూస్తున్నారు. ఆగస్ట్ 14న ప్రపంచవ్యాప్తంగా భారీ స్థాయిలో విడుదలకు సిద్ధమవుతున్నది. ఈ నేపథ్యంలో శుక్రవారం ట్రైలర్‌ను విడుదల చేశారు. ఇందులో యాక్షన్ ఎపిసోడ్స్ హైలైట్‌గా నిలిచాయి. ఎన్టీఆర్, హృతిక్‌రోషన్ నువ్వానేనా అనే రీతిలో పోటాపోటీ నటనను కనబరిచారు. 'ఎవరూ చేయలేని పనిని నేను చేసి చూపిస్తాను. ఎవరూ పోరాడలేని యుద్ధాన్ని నేను పోరాడతాను, నేను యుద్ధంలో ఆయుధాన్ని..చస్తా లేదా చంపుతా' అంటూ ఎన్టీఆర్ చెప్పిన డైలాగ్ ఆకట్టుకునేలా ఉంది. యశ్‌రాజ్ ఫిల్మ్స్ స్పై యూనివర్స్‌లో భాగంగా రూపొందించిన ఈ చిత్రానికి ఆయాన్ ముఖర్జీ దర్శకత్వం వహించారు. తెలుగులో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ సంస్థ విడుదల చేయనుంది.

# అతను వీడియో కాల్ లో బట్టలు విప్పమన్నాడు





ఇండస్ట్రీలో క్యాస్టింగ్ కౌచ్ ను ఎదుర్కోకుండా బయటపడిన ఒక్క హీరోయిన్ లేదు అంటే అతిశయోక్తి కాదు. కొత్తగా ఇండస్ట్రీకి వచ్చినవారైనా.. స్టార్ హీరోయిన్లు అయినా ఏదో ఒక సమయంలో ఇలాంటి పరిస్థితిని ఎదుర్కొన్నవారే. స్టార్ హీరో సరసన నటించే ఛాన్స్ కావాలంటే కమిట్ మెంట్ ఇవ్వాలి. మొదటి హీరోయిన్ గా ఛాన్స్ కావాలలంటే నిర్మాత రూమ్ కి వెళ్లాలి. అందంగా చుపించాలంటే సినిమాటోగ్రాఫర్ దగ్గరకు వెళ్లాలి.. అసలు ఇండస్ట్రీలో అవకాశం రావాలన్నా రూమ్ కి వెళ్ళాలి. ఇక్కడితో ఆగాయా అంటే లేదు. లైంగిక వేధింపులు.. షూటింగ్స్ లో, ఆడిషన్స్ లో ప్రెస్ మీట్ లలో ఇలా ఎక్కడా ఆడదానికి భద్రత లేదు. ఇది కేవలం ఇండస్ట్రీకి వచ్చే కొత్తవారికే కాదు. నట వారసురాళ్లకు కూడా తప్పడం లేదు. బాలీవుడ్ స్టార్ కమెడియన్ జానీ లివర్ కుమార్తె జామీ లివర్ సైతం క్యాస్టింగ్ కౌచ్ ఇబ్బందులను ఎదుర్కొన్నట్లు చెప్పడం ప్రస్తుతం సెన్సేషన్ గా మారింది. తండ్రి బాటలోనే కామెడీ నటిగా తనకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపును తెచ్చుకుంది జామీ. తెలుగులో ఆమె ఆ ఒక్కటి అడక్కు అనే సినిమాలో నటించింది. నరేష్, ఫరియా జంటగా నటించిన ఈ చిత్రంలో నరేష్ కు వదినగా ఆమె నవ్వులు పూయించింది. ప్రస్తుతం బాలీవుడ్ లో వరుస సినిమాలతో బిజీగా ఉన్న జామీ తాజాగా ఒక ఇంటర్వ్యూలో తాన్ క్యాస్టింగ్ కౌచ్ సంఘటనను బయటపెట్టింది. ' కెరీర్ ప్రారంభంలో నాకు మేనేజర్ అంటూ ఎవరూ ఉండేవారు కాదు. ఎవరు ఆడిషన్ కు పిలవాలన్నా నాకే ఫోన్ వచ్చేది. ఒకసారి ఒక ఇంటెర్నేషనల్ సినిమాలో ఛాన్స్ అని ఒక వ్యక్తి వీడియో కాల్ చేశాడు. నేను కూడా కథ బాగా అర్ధం కావాలని ఇలా ఎదురెదురు కూర్చొని మాట్లాడతాడేమో అని అలాగే ఉండిపోయాను. అతని ముఖం నాకు కనిపించడం లేదు. నన్ను మాత్రం అతను చూస్తున్నట్లు చెప్పాడు. కథ మొత్తం వివరిస్తూ.. చాలా మంచి పాత్ర. కామెడీతో పాటు చాలా బోల్డ్ గా ఉంటుంది అని చెప్పాడు. ఆ తరువాత నీ ముందు ఒక 50 ఏళ్ల వ్యక్తి ఉన్నట్లు ఊహించుకో.. నెమ్మదిగా బట్టలు విప్పు అన్నాడు. నేను షాక్ అయ్యా. వీడియో కాల్ లో ఇలాంటివి నాకు సౌకర్యంగా ఉండవు. బోల్డ్ పాత్ర అయితే నేను సీన్ లో చేస్తాను అని చెప్పాను. అతను వినకుండా ఇది చాలా పెద్ద ప్రాజెక్ట్. ఆ పాత్రకు నువ్వు సెట్ అవుతావో లేదో చూడాలి కదా. పర్లేదు బట్టలు విప్పు అన్నాడు. వెంటనే నేను నాకు ఇలా చేయడం సౌకర్యంగా లేదు అని టక్కున కాల్ కట్ చేశాను. అప్పటి వరకు నాకు క్యాస్టింగ్ కౌచ్ అంటే ఏంటో తెలియదు. ఇండస్ట్రీలో నా తండ్రి ఉండడం అదృష్టం. అప్పటివరకు ఇలాంటి ఇబ్బందులు ఉంటాయన్న మాటే కానీ, నెప్పుడు అనుభవించలేదు. ఇక నా వరకు వచ్చాక తెలిసింది' అని చెప్పుకొచ్చింది. ప్రస్తుతం జామీ వ్యాఖ్యలు నెట్టింట వైరల్ గా మారాయి. ఇక జామీ వ్యాఖ్యలు విన్న నెటిజన్స్.. బయటవారికే కాదు .. స్టార్ వారసులకు కూడా క్యాస్టింగ్ కౌచ్ ఇబ్బందులు ఉంటాయా.. ఆశ్చర్యంగా ఉందే అని కామెంట్స్ పెడుతున్నారు.

# కోట శ్రీనివాసరావు హీరోగా సినిమాల్లోకి రావాలని అనుకున్నారు





మాజీ ఎమ్మెల్యే సాధినేని ఆసక్తికర వ్యాఖ్యలు విలక్షణ నటుడు కోట శ్రీనివాసరావు గురించి ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట మాజీ ఎమ్మెల్యే, బీజేపీ నాయకుడు సామినేని ఉదయభాను ఆసక్తికర విషయాలను తెలియజేశారు. కోట హీరోగా సినిమాల్లోకి రావాలని అనుకున్నారని.. కానీ అప్పటికే ఆయన 40 ఏళ్లకు దగ్గరకు రావడంతో హీరో అవ్వడం కుదరలేదని చెప్పారు. అందుకే ప్రాణం ఖరీదు సినిమాలో చిన్న పాత్రతో సినిమాల్లోకి ఎంట్రీ ఇచ్చారని అన్నారు. విజయవాడలోని హెూటల్ ఐలాపురంలో ఏర్పాటు చేసిన కోట శ్రీనివాసరావు సంతాప సభలో ఆయన ఈ విషయాలను పంచుకున్నారు. కోట శ్రీనివాసరావు 1978లో సినీ ఇండస్ట్రీలోకి ప్రవేశించి.. సుమారు 40 ఏళ్ల కెరీర్‌లో చలన చిత్ర రంగంలో మరిచిపోలేని వ్యక్తిగా ఎదిగారని సామినేని ఉదయభాను కొనియాడారు. కోట శ్రీనివాసరావు హీరోగా రావాలని అనుకున్నారని.. కానీ అప్పటికే 40 ఏళ్లకు వచ్చేశారని చెప్పారు. కాబట్టే 1978లో ప్రాణం ఖరీదు సినిమాతో చిన్న పాత్రలో వెండితెర మీద కనిపించారని అన్నారు. తెలుగులోనే కాకుండా హిందీ, తమిళం, మలయాళం, కన్నడ ఐదు భాషల్లో దాదాపు 750 సినిమాల్లో నటించారని అన్నారు. కోట జీవితంలో మరిచిపోలేని సంఘటన ఏదైనా జరిగిందంటే.. అది ఆయన కుమారుడిని కోల్పోవడమే అని అన్నారు. పలుమార్లు ఆయన చాలామందితో చర్చించిన విషయం ఏమైనా ఉందంటే.. అది తన కుమారుడి అకాల మరణం గురించేనని తెలిపారు. ఇక ఏపీ బీజేపీ చీఫ్ పీవీఎన్ మాధవ్ మాట్లాడుతూ.. కోట శ్రీనివాసరావు బహుముఖ ప్రజ్ఞాశాలి అని కొనియాడారు. బీజేపీ సిద్ధాంతాలను చాటిచెప్పి.. పాటించిన వ్యక్తి కోట అని అన్నారు. తెలుగువారిని, తెలుగు సినిమాను కాపాడటానికి ఆయన ఎప్పుడూ ముందు ఉండేవారని అన్నారు. తాను నమ్ముకున్న కలమా తల్లిని, చలన చిత్ర రంగాన్ని ముందుకు తీసుకెళ్లిన వ్యక్తి అని అన్నారు. కోట ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.








































Edited, Published & Owned by **BHUPATHI SANTHOSH.** Printed at PARAHUSHAR PRINTING PUBLICATIONS, H. NO. 1-6-27/2,SRI NAGAR COLONY, MAHABUBABAD, WARANGAL, TELANGANA-506101.Published at Jammikunta, karimnagar,Telangana-505122. EDITOR: BHUPATHI SANTHOSH. Cell: 9247819181 | **RNI No: TGTEL/25/A1882,**Email:Mana vaartha tg. Daily@gmail.com